



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 06 డిసెంబర్ 2025


## అత్యంత ప్రాధాన్యతతో అంధుల

# పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-విద్య, భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణం

-అంధ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాల ఏర్పాటు

-ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల ప్రత్యేక స్కూల్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక అంధుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహారీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, ఆర్కిటెక్చర్ ఆకృతిని విషయ నిర్ధారణతో మానిటర్ చేశారు. తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ పార్క్, సదుపాయాల నమూనా మ్యాప్‌లు, డిజైన్ ఫోటోలను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితత్వంలో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అంధుల విద్యా అవకాశం

2లో

## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో

# సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలు

### పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ నెల 11 నుండి నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలి ంగ్ నేపథ్యంలో ఖమ్మం కమిష నరేట్ పరిధిలోని మొదటి విడత పోలింగ్ జరిగే కొణిజర్ల, రఘునాధపాలెం, బోనకల్లు, వైరా, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండలలో సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ది. 09. 12. 2025 సాయంత్రం 5:00 గంటల నుండి ది. 11. 12. 2025 న ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలు ప్రకటించే వరకు

2లో

# గెలుపే లక్ష్యంగా ముందుకు..

2లో



## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్




2లో

## గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు



2లో




# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి...

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**మొదటిపేజీ తరువాయి**



దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ, పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల అంతటా టాక్టైల్ పాత్‌లు, గైడింగ్ రైలింగ్స్, రఫ్–సర్ఫేస్ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ లాంటి ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన నైపుణ్యం, కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకు ండా చైల్ట్–సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు వినియోగించాలన్నారు. అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# RTCలో 63 కండక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఏడు డిపోల్లో కాంట్రాక్టు పద్ధతిలో 63 మంది కండక్టర్లను భర్తీ చేయనున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 21–35 ఏళ్ల మధ్య వయసున్న (స్త్రీ/పురుషులు) అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎత్తు, లైసెన్స్ వంటి అర్హతలు అవసరం. ఎంపికైన వారికి నెలకు ?17,969 వేతనం లభిస్తుందని ఆర్ఎం తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత డిపో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 BNSS యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్

**మొదటిపేజీ తరువాయి**

అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా /అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు,మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 %దీచీూా% యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. 1. ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం. 2. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధం.

3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. 4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం. 5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ బృందాలు దాడులు

### -నాలుగు రోజుల్లో 4 లక్షల విలువ చేసే 6 వందల లీటర్ల మద్యం సీజ్, -టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని పలు గ్రామాలలో టాస్క్ ఫోర్స్ బృందాలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కొణిజర్ల, రఘునాదపాలెం, చింతకాని, VM బంజారా, ముదిగొండ, ఖమ్మం రూరల్,సత్తుపల్లి,తిరుమలాయపాలెం, వెంసూర్ లోని వివిధ ప్రదేశాలలో బెల్టు దుకాణాలపై ప్రత్యేక దాడి నిర్వహించి 35 వేల రూపాయల విలువ గల IMFL మద్యం సుమారు 600 లీటర్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత పోలీస్ అప్పగించి నట్లు తెలిపారు.ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సంధ్య ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 42 వేల విలువ చేసే 240 లీటర్ల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# బీహెచ్ ఈ ఎల్‌కు ప్రతిరోజు 6 ఏసి సర్వీసులు

## -డిపో మేనేజర్ ఊటుకూరి.సునీత.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** సత్తుపల్లి నుండి బీహెచ్‌ఈఎల్ ప్రతి రోజు 6 ఏసి సర్వీసులను నడుపు తున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సత్తుపల్లి నుండి ఏసీ సర్వీ సులు ఉదయం ఒకటి రాత్రి ఒకటి మాత్రమే ఉం దేవని అదనంగా నాలుగు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్‌ఈఎల్ ఉదయం 7.45, 9.00, 10.00 గంటలకు రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు అదేవిధంగా బీహెచ్‌ఈఎల్ నుండి సత్తుపల్లికి ఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్‌ఈఎల్ వయ ఎమ్ జి బి ఎస్, ఎస్ ఆర్ నగర్, అమీర్పేట్ , కూకట్పల్లి, మియాపూర్ క్రాస్ రోడ్డు, లింగంపల్లి, ద్వారా బీహెచ్‌ఈఎల్ వెళుతుంది అని అన్నారు. సత్తుపల్లి నుండి బీహెచ్‌ఈఎల్ మరియు బీహెచ్‌ఈఎల్ నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు..

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




మధిర నియోజకవర్గంలో పంచా యతీ పోరు హీటెక్కుతోంది. గెలుపు కోసం అభ్యర్థులు హామీల వర్షం కురిపిస్తున్నారు. రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి మొదటి అడుగు కావడంతో ఈ అవకాశాన్ని వదులుకోవద్దని అభ్యర్థులు గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నారు. గెలుపుకు ప్రతి ఓటు కూడా కీలకం కావడం, ఒక పార్టీ మద్ద తుతో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండటంతో అభ్యర్థులు సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. తాము సర్పంచ్ గా ఎన్నికైతే గ్రామానికి ఏమి చేస్తారో హామీ ఇస్తున్నారు. తమ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల వారిని కలుస్తూ మద్దతును కూడగడుతున్నారు. ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరగడం, పార్టీ గుర్తు లేకపోవడం వారికి కలిసి వస్తుంది. అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తూనే ప్రచారంలో పాల్గొంటున్నారు.

**ఎమ్మెల్యేల ఎన్నికలను తలదన్నేలా మేనిఫెస్టోలు:**

మారుతున్న కాలంతో పాటే సర్పంచ్ ఎన్నికల్లో ఇస్తున్న హామీల ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు పల్లెపోరులో అభ్యర్థులు ఇస్తున్న మేనిఫెస్టోలు ఎమ్మెల్యేల ఎన్నికలను తలదన్నేలా ఉన్నాయనే చర్చ జరుగుతోంది. స్థానిక సమస్యలతో పాటు కులాలు, మతాల వారీగా హామీలు ఇస్తునే సామాజిక అంశాలపై కూడా అభ్యర్థులు హామీలు గుప్పిస్తున్నారు.

**స్థానిక పోరు లో కీలకంగా మారిన మద్యం..**

ఈ ఎన్నికల్లో అభ్యర్థులకు మద్యమే కీలకంగా మారింది. గ్రామాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఖర్చులు 30 నుంచి 40 శాతం మద్యానికే ఖర్చు పెట్టే పరిస్థితి ఏర్పడింది. అభ్యర్థులు ముందుగానే మద్యం నిల్వలను పెట్టుకున్నారు. సుమారు 10 రోజుల పాటు ప్రచారం చేయవల్సి ఉండడం తో తమతో తిరిగే మద్దతు దారులకు మద్యం అందజేసేందుకు మద్యం నిల్వలు సిద్ధంచేసుకొన్నారు.గ్రామ పంచాయతీల్లో ప్రతి ఓటు కీలకమైనట్లే మద్యం కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా మారింది. ఎంత చిన్న అభ్యర్థి అయినా మద్యం పంపిణీ తప్పని పరిస్థితులు గా మారడంతో కొనుగోళ్లను చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు గతంతో పోలిస్తే బాగా కాస్ట్లీ గా మారాయి.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. వెంసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేంసూరు, మర్లపాడు, వెంకటాపురం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు అన్నారు. బోనకల్లు మండలంలో నామినేషన్ వేసిన సర్పంచ్, వార్డ్ సభ్యులతో బోనకల్లులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడానికి పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించి సమన్వయంతో ప్రతి ఒక్కరు ఉండాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

# సైనిక అమర వీరుల కుటుంబాల కోసం ప్రతి పౌరుడు చేతులు కలపాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సైనిక సంక్షేమం కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ**
**-జిల్లా ప్రజలంతా ఉదారంగా సహకరించాలని పిలుపునిస్తూ.. ఫ్లాగ్ డే ఫండ్‌కు తనవంతు విరాళం అందించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో):
మన దేశం నేడు శాంతి, భద్రతలతో ముందుకు సాగుతున్నదంటే, అది సైనికుల త్యాగం వల్లే సాధ్యమవుతుందని, సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం సేకరించే సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్, దేశభక్తి చిహ్నమైన రిబ్బన్ ఫ్లాగ్ ను స్వీకరించి తన వంతు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేస్తున్న సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే ఫ్లాగ్ డే ఫండ్ సేకరణ కు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని అన్నారు. సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించినప్పుడు, వారి కుటుంబాలు కష్టాల్లో పడకుండా చూడటం ప్రతి పౌరుడి కర్తవ్యమూ కావాలన్నారు. మనం ఇచ్చే చిన్న సహాయం ఒక సైనికుని కుటుంబానికి ఆశగా మారుతుందని, సామర్థ్యాన్ని బట్టి ఎంతైనా ఈ నిధికి అందించాలని కోరారు. సాయుధ దళాల పతాక దినోత్సవం నిధి పూర్తిగా అమరవీరుల కుటుంబాలు, విధి నిర్వహ ణలో గాయపడ్డ జవాన్లు, వికలాంగులైన రిటైర్డ్ సైనికులు, వృద్ధ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకంగా వినియోగించబడతాయని తెలిపారు. విద్యా, వైద్య సహాయం, పింఛన్లు, పునరావాస చర్యలు మొదలైన కార్యక్రమాల్లో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయి అని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలు ఫ్లాగ్ డే ఫండ్ కార్యక్రమానికి విస్తృతంగా సహకరించాలని కోరారు. గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.అమరవీరుల కుటుంబాల కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ అని, ఇది మనం అందించే వారి త్యాగానికి కృతజ్ఞత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి యం. చంద్రశేఖర్, ఇసిహెచ్ఎస్ ఓఐసి వింగ్ కమాండర్ సురేంద్ర, ఎస్. అనూష, కళావాసు, వీరబాబు, సాయికుమార్ మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు సుభాని, కృష్ణమూర్తి, మాజీ సైనికులు గోపాల రావు, ఎస్ యం అరుణ్, హనుమంత రావు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి....

**-సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామ రావు,-పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు**



ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేసామని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మండలాల వారీగా సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. 200 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 1 ఓపిఓ , 201 నుండి 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 2 ఓపిఓలు, 401 నుండి 650 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 3 ఓపిఓ లతో బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని, మొదటి విడతకు మొత్తం 1582 బృందాలను సిద్ధం చేశామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 20 శాతం సిబ్బంది రిజర్వ్ కలిపి 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను నియమించామని తెలిపారు. 235 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 1740 పోలింగ్ స్టేషన్ లలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నిరంతరం తనిఖీలు



ఖమ్మం (సూర్య బ్యూరో):
అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద స్టాటిక్ సర్వెలెన్స్ బృందం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ముదిగొండ సిఐ మురళి తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా సరిహద్దు వల్లభి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా వాహన తనిఖీలు ముమ్మరం చేశారు.

# బాలికల మెరుపు ప్రదర్శన రాష్ట్ర జూనియర్ కబడ్డీలో ఖమ్మంకి మూడో స్థానం



ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు నల్గొండ జిల్లా హాలియాలో ఈ నెల 2 నుంచి 4 వరకు జరిగాయి. మొత్తం 33 జిల్లాల జట్లు బరిలోకి దిగిన ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా బాలికలు అద్భుత ప్రతిభ కనబరచి మూడో స్థానాన్ని సాధించారు.ఖమ్మం జట్టు సాధించిన విజయంపై జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి క్రీడాకారిణులను అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, అసోసియేషన్ నాయకులు సామినేని హరిప్రసాద్, మోతారపు సుధాకర్, ప్రసాద్ రావు, డాక్టర్ సుధాకర్ తదితరులు జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి....

**- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామా రావు**
**-రఘునాథ పాలెం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు**





ఖమ్మం (సూర్య బ్యూరో):
పంచాయతీ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీ చరణ్ సుదామా రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని, పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్డే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో పరిశీలకుల వెంట రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలం అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే...

## -మాజీ మంత్రి పువ్వాడ..





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలవాలి...ఎన్నికల్లో పోరాడి గెలవాలి కానీ బెదిరింపులతో ఏకగ్రీవం చేయాలనుకున్న కాంగ్రెస్...అధికారం శాశ్వతం కాదు ప్రజల్లో ఉండాలి..పదేళ్ల పాలనలో మండలాన్ని సుందరంగా తీర్చిదిద్దిన...మాజీ మంత్రి పువ్వాడ..మండలంలో కాం గ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక..రఘునాథపాలెం మండలం చిమ్మపూడి,పాపటపల్లి, చింతగుర్తి, గణేశ్వరం,వేపకుంట్ల,వివి పాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు .అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త గ్రామ పంచాయతీలను,కొత్త మండలాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దే..గత పదేళ్ల పాలనలో రఘునాథపాలెం మండలం అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపాను.అన్ని రకాల నిధులతో మండలంలో మట్టి రోడ్లను సిసి రోడ్లు చేసి అన్ని డొంక రోడ్లను బిటి రోడ్లుగా మార్చి,డ్రైన్లు,నాలుగు లైన్ల రహదారులు,డబుల్ బెడ్ రూములు ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రగతి పదంలో ముందున్నాం..ఆరు గ్యారంటీలు పేరుతో రైతు రుణమాఫీ,రైతు భరోసా,అత్తకు 4000పెంక్షన్,కోడలికి 2500,ఆడపిల్లలకు స్కూటీలు,కల్యాణ లక్ష్మి తులం బంగారం,మహాలక్ష్మి పథకమంలో గ్యాస్ ఇస్తామని మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.వ్యవసాయ శాఖా మంత్రి ఉన్న ఈ నియోజకవర్గంలో యూరియా కూడా రైతులకు అందించలేకపోయారు.రైతులకు ఉచిత కరెంట్ ఇస్తానని ఇప్పుడు వారికి మీటర్లు పెడుతున్నారు.ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఇలాంటి మోసాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

ఈ కార్యాక్రమంలో మండల అధ్యక్షులు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాఘభూషణం ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,కార్పొరేటర్లు వలరాజు,జస్వంత్,మచ్చా నరేందర్ సర్పంచ్ అభ్యర్థులు గుత్తా రవి,కొండపర్తి లక్ష్మి మల్లికార్జున్,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,తాత కళావతి వెంకటేశ్వర్లు,కొర్ర శ్రీను,పొట్లపల్లి రమాదేవిరాజా, కుతుంబాక నరేష్ నాయకులు హరిప్రసాద్,,మెంటం రామారావు,ప్రదీప్, దొంతు సత్యం,శ్రీనివాస్ సైదులు, భద్రయ్య,యాస రామారావు,శ్యామ్, దానయ్య, రామోజీ,కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# ఖమ్మం లో తనిష్క్ వారి డైమండ్ జూవేలరీ ప్రదర్శన.......







**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
తనిష్క్ ఖమ్మం విహారిక జ్యువల్స్ తరఫున డైమండ్ జ్యువెల్రీ ప్రదర్శన ఈ ఈరోజు wyra రోడ్ లో హొటల్ గ్రాండ్ గాయత్రీ నందు తనిష్క్ కస్టమర్ లతో ఘనంగా ప్రారంభించటం జరిగినది. ఈ సందర్భంగా విహారిక జ్యువల్స్ అధినేత శ్రీ వంకాయలపాటి వేంకటరాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ తనిష్క్ వారు మొట్ట మొదట సారిగా ఖమ్మం ప్రీమియం కస్టమర్ ల కొరకు ఈ డైమండ్ ఎగ్జిభీషన్ ఏర్పాటు చేయడం ఆనందకరమణి అన్నారు. తనిష్క్ లో మా విహారిక జ్యువల్స్ అతి పెద్ద పార్టనర్ గా ఉండటం మాకు గర్వకారణం అని అన్నారు సుమారు 50 కోట్ల విలువైన సరికొత్త మోడల్స్ తో ఏర్పాటు చేసాము అన్నారు. మన ఇండియా లోనే కాకుండా అమెరికా, దుబాయ్, కెనడా ల లో కూడా తనిష్క్ కి మంచి ఆధారణ ఉన్నదని, హైదరాబాద్ తరువాత ఖమ్మం లో మంచి ఆధారణ ఉన్నది అని, ఖమ్మం లో విహారిక జ్యువల్స్ ని ఇంతలా ఆదరించిన కస్టమర్ లకు మా హృదయపూర్వక ఆహ్వానం అని అన్నారు. ఈ ఎక్సభిషన్2025 డిసెంబర్ 5 నుండి 7 వరకు, హొటల్ గాయత్రి గ్రాండ్, వైరా రోడ్, ఖమ్మంలో ఈ ప్రత్యేంక ప్రదర్శన జరుగను ంద‌ని అన్నారు.గోల్డ్ జ్యువెల్రీ మేకింగ్ చార్జీలపైలి మరియు డైమండ్ విలువపైలి అత్యధికంగా 20% వరకులి ఆఫర్‌ను పొందండి. అలాగే పాత బంగారం మార్పిడి పై 0% డిడక్షన్‌లి సౌకర్యం కూడా అందుబాటులో ఉంది.కావున ఈ డైమండ్ జ్యువెలరీ ప్రదర్శనకు మీరు విచ్చేసి, అందించే ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మన ప్రియమైన కస్టమర్‌లందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమములో వివిసి సంస్థ ల చైర్మన్ వంకాయల పాటి ద్రౌపతి గారు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## -ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి 'పిల్లలమర్రి'



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ముష్టికుంట్ల గ్రామ ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ వారి అభివృద్ధి కోసం సహాయ, సహకారాలు అందిస్తామని టిడిపి, వైయస్సార్, సిపిఐ, బిజెపి, జనసేన పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. ముష్టికుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తూ దూకుడు పెంచారు. ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారసర్పంచ్, వార్డు సభ్యుల గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ గుర్తుగా ఉంగరం గుర్తును ఎన్నికల కమిషన్ తనకు కేటాయించిందని ఆ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచి ప్రజా ప్రభుత్వంలో గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామస్తుల సలహాలు, సూచనలతో గ్రామాన్ని జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఆశీస్సులతో తమకు సహకరించి గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని పిల్లలమర్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముష్టికుంట్ల పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరియు అఖిల పక్ష పార్టీల నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేపల్లెవాడ, తూతక్కలింగన్నపేట, గార్ల ఒడ్డు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ కల్పించండి

**-రద్దయిన రైళ్లను పునరుద్ధరించండి**

**- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వద్దిరాజు వినతి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా కేంద్రంతో పాటు వర్తక, వ్యాపార కేంద్రంగా ఉన్న ఖమ్మంలో పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని, కోవిడ్ వ్యాప్తి సమయంలో జిల్లాలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్లమెంట్ ఆవరణలో రైల్వే మంత్రిని కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. బీహార్, ఢిల్లీ, రాజస్థాన్ వైపు వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యంగా గయా మాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ఖమ్మంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఇరుముడి ధరించి, అయ్యప్ప సన్నిధానం శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఖమ్మంలో కేరళ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. గార్ల రైల్వే స్టేషన్లో శాతవాహన, ఇంటర్ సీటీ రైళ్లను ఆపడంతో పాటు స్టేషన్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోవిడ్ వ్యాప్తి సమయంలో ఉమ్మడి జిల్లాలో రద్దు చేసిన కాజీపేట - విజయవాడ, డోర్నకల్ - భద్రాచలం, కాజీపేట - మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కాజీపేట-విజయవాడ ప్యాసింజర్ రైలు తిరుపతి వరకు పొడిగించి తిరుమల వెళ్లే భక్తుల ఇబ్బందులు తొలగించా లని, భద్రాచలం రోడ్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును మంజూరు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు జానకీపురం విద్యార్థిని 'సిరి' ఎంపిక



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని జానకీ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని గద్దల సిరి టేబుల్ టెన్నిస్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. డిసెంబర్ 25న చెన్నైలో జరగనున్న ప్రతి ష్టాత్మకమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన క్రీడా ప్రతిభను చాటనుంది. విద్యార్థిని సిరి ప్రస్తుతం ఖమ్మం లోను ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యనభ్యసిస్తుంది. టేబుల్ టెన్నిస్ క్రీడలో జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల పలువురు జిల్లా క్రీడా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని గద్దల సిరి జాతీయస్థాయిలో స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా మరియు యువజన అధికారి సునీల్ కుమార్, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ యాస రామారావు, కోచ్ సాంబమూర్తి, మండల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## ఎన్నికల సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- ఖమ్మం సిసిఆర్బి ఏసీపీ సాంబరాజు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
గ్రామాల్లో ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఖమ్మం సిసిఆర్బి ఏసీపీ సాంబరాజు అన్నారు. గ్రామపంచాయతీల ఎన్నికలను పురస్కరించుకొని బోనకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో గ్రామ పంచాయతీల ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డు సభ్యుల అభ్యర్థులతో స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సాంబరాజు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఆరోపణలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, భయభ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పొదిల వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉవ్వెత్తున లేచిన "భోగి" మంటలు

**- నామినేషన్ దాఖలు చేసిన భోగి మోహన్ రావు**

**- భారీ ర్యాలీతో ప్రచారం ప్రారంభం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
మండాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భోగి మోహన్ రావు నామినేషన్ దాఖలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా భోగి సర్పంచి పదవికి బరిలోకి దిగారు. భోగి మోహన్ రావు కి కాంగ్రెస్ పార్టీలోని వర్గం తో పాటు ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్, టిడిపి, జనసేన, వైయస్సార్సీపి మద్దతు బహిరంగంగానే ప్రకటించాయి. ఆఖరి రోజున పది వార్డు మెంబర్ల అభ్యర్థులతో సర్పంచి పోటీకి నామినేషన్ వేశారు. 10 వార్డ్ మెంబర్ల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తన మద్దతు పార్టీల నాయకులు, భారీ ప్రజానీకంతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం ప్రారంభించి ప్రత్యర్థికి సవాల్ విసిరారు. భారీ జన సమీకరణతో ఓటర మహాసయ కటాక్షం కోసం అభ్యర్థిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. మండాలపాడు పంచాయతీ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న దీమాను వ్యక్తం చేశారు.

## సిపిఐ గెలుపుతోనే మల్లారం అభివృద్ధి

**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు**

**-మద్దతుదారులు సిపిఐ ఘనవిజయానికి పార్టీ శ్రేణులు కృషిచేయాలి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మల్లారం గ్రామాభివృద్ధే సిపిఐ లక్ష్యమని,ప్రజలు ఇచ్చే విశ్వాసం ,మద్దతుతో గ్రామ సమస్యల పరిష్కారానికి కామ్రేడ్ మందడపు రాణి కృషి చేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మందడపు రాణి గెలుపుని కాంక్షిస్తూ శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబుతో కలిసి హేమంతరావు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కోసం మందడపు రాణికి ఒక్క అవకాశం గ్రామ ప్రజలు ఇవ్వాలని హేమంతరావు కోరారు.ఇక్కడ సిపిఐ గెలిస్తేనే కాంగ్రెస్ భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి బాటలు పడతాయన్నారు.అభివృద్ధికి అడ్డుపడే వారికి ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచన చేయాలన్నారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కరివేది రాంబాబు,మహిళా కాంగ్రెస్ మధిర మండల అధ్యక్షురాలు దుర్గ భవాని, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము,మచ్చ వెంకటేశ్వరావు,నలమల శేఖర్,కొంగర రమేష్,కాంగ్రెస్,సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చొద్దు

**- మండల వ్యవసాయ శాఖ పసునూరి వినయ్ కుమార్**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
పంట కోతల తర్వాత వ్యర్థాలను కాల్చడంతో భూసారానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయ శాఖ అధి కారి పసునూరి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో రైతులకు వరి కొయ్యలు కాల్చడం- నష్ట నివారణ చర్యలపై సలహాలు, సూచనలు అందించారు. రైతులు పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి, రైతులు పాల్గొన్నారు.

## బోనకల్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని అనాథ మృతదేహం




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఇటీవల బోనకల్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని సుమారు 75 సంవత్సరాల వృద్ధుడు చనిపోగా బోనకల్ పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో భద్రపరి చినారు. ఇప్పటివరకు మృతదేహం కోసం ఎవరూ రానందున అనాథ మృతదేహం గా భావించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి అనుమతి పత్రం ఇచ్చినారు. అన్నం ఫౌండేషన్ మార్చురి నుండి మృతదేహాన్ని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని గౌరవప్రదంగా బల్లేపల్లిలోని వైకుంఠధామానికి తరలించి అన్నం సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో దహన సంస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శనివారం 06 డిసెంబర్ 2025

# పంచాయతీలో పంచ తంత్రాలు

### - ప్రతిపక్షాల మద్దతుతో స్వపక్షం పోటీ
### -అధికారపక్షం అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ
### - ముగిసిన నామినేషన్ల గడువు





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పల్లెల్లో పంచాయితీ ఎన్నికల రాజకీయం రసవత్తంగా మారింది. కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్డులు పోటీకి సిద్దమై నామినేషన్లు దాఖలు చేయడంతో అధికార పార్టీకి తలనొప్పిగా మారింది. ఇటు నామినేషన్ స్వీకరణ గడువు ముగియనుండడంతో సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీచేసే అభ్యర్డులు నామినేషన్ ధాఖలకు నామినేషన్ స్వీకరణ కేంద్రాలకు బారులు తీరారు. ప్రధాన పార్టీలు అధికార, ప్రతిపక్షాలు బలపరిచిన అభ్యర్డులు నామినేషన్లు రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. విఎం బంజర్, మండలపాడు గ్రామ పంచాయితీ సర్పచ్ పదవి పోటీ రసవత్తరంగా మారింది. మండాలపాడు సర్పంచ్ పోటీకి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాయం రమేష్ ఇప్పటికే నామినేషన్ సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి బోగి మోహనరావు ఆఖరి రోజు తన బలం నిరూపించుకుంటూ భారీ జనంతో భారీ ర్యాలీతో వార్డు మెంబర్ అభ్యర్థులతో నామినేషన్ వేశారు.

#### ప్రధాన పోటీ రెబల్ అభ్యర్థులు

పెనుబల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పంచాయితీ ఎన్నికలు ఆసక్తిగా మారాయి. కొన్ని పంచాయతీలలో అధికార పక్షం మద్యే పోటీ నెలకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ అదిష్టానం బలపరిచిన పోటీలో ఉండగా ప్రతిపక్ష పార్టీ బిఆరెఎస్ మద్దతుతో రెబల్ అభ్యర్డులు బరిలో నిలుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థులకు మద్దతుగా బిఆరెఎస్, టిడిపి, జనసేన, వైఎస్ ఆర్ సీపీ, జండాలు కనిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. మండలపాడు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బోగి మోహన్ రావు చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్, టీఆరెఎస్, టిడిపి, జనసేన, వైయస్సార్సీపి జెండాలు రెపరెపలాడాయి. విఎం బంజర్ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా భూఖ్య రాజబాబు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బలపరిచిన భూఖ్య ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలోని ఒక వర్గం, బిఆర్ఎస్, టిడిపి, బిజెపి మద్దతుతో కూటమి అభ్యర్థిగా విఎం బంజర్ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగారు. మండాలపాడు, విఎం బంజర్ పంచాయతీ లలో ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు పోటీకి బరిలో నిలవడం చర్చనీయాంశం అయ్యింది. బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులు పోటీలో లేకపోవడంతో రెండు గ్రామాల పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠం రేపుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీలో లేకపోవడంతో ఎవరు విజయం సాధించిన కాంగ్రెస్ ఖాతాలోకి వెళుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన పార్టీ తమ అభ్యర్థిని నిలపకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల కండువాలను ధరించే పోటీలకు సిద్ధమవుతున్న సర్పంచ్ అభ్యర్థుల తీరుకి రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతుందన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తం అవుతుంది. రెబల్ అభ్యర్థులను అధిష్టానం బుజ్జగించి గాడిన పెడుతుందా... లేక ఈ పరిణామాలకి సదరు ఓటరు ఓటుతో తీర్పుని వెల్లడిస్తాడా... వేచి చూడాలి.

## ప్రచారంలో ముందున్న ముసలమడుగు సర్పంచ్ అభ్యర్థి నాగార్జున

వైరా సూర్య ఆర్సి




ప్రచారంలో ముందున్న ముసలమడుగు సర్పంచ్ అభ్యర్థి తడికమళ్ళ నాగార్జున జనంలో దూసుకుపోతున్నారు. ఇంటింటికి తిరిగి వాటర్లను ప్రసన్నం చేసుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు. గ్రామంలో నాగార్జునకి మంచి పేరు ఉండటంతోపాటు, సౌమిడిగా అందరితో కలుపుగోలుగా ఉండే మనిషిగా ఆయనకు పేరు ఉంది. ఆయన్ని ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలు భావిస్తున్నారని ముసలిమడుగు సర్పంచ్ అభ్యర్థి నాగార్జున విలేకరులకు తెలియజేశారు.ప్రచారంలో ముందున్న ముసలమడుగు సర్పంచ్ అభ్యర్థి తడికమళ్ళ నాగార్జున జనంలో దూసుకుపోతున్నారు. ఇంటింటికి తిరిగి వాటర్లను ప్రసన్నం చేసుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తు న్నారు. గ్రామంలో నాగార్జునకి మంచి పేరు ఉండటంతోపాటు, సౌమిడిగా అందరితో కలుపుగోలుగా ఉండే మనిషిగా ఆయనకు పేరు ఉంది. ఆయన్ని ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలు భావిస్తున్నారని ముసలిమడుగు సర్పంచ్ అభ్యర్థి నాగార్జున విలేకరులకు తెలియజేశారు.

## ఆదర్శప్రాయుడు బొడ్డు భిక్షం...

### -కేసులు,నిర్బంధాలు ఎదురైన ఎర్రజెండాను వీడని వీరుడు...,-సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా...

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:



ఖమ్మం రూరల్‌జీవితాంతం అభ్యు దయ భావాలతో పనిచేసిన బొడ్డు భిక్షం ఆదర్శప్రాయుడని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని మంగళగూడెం గ్రామంలో ఈనెల ఒకటవ తేదీన అనారోగ్యంతో మరణించిన బొడ్డు భిక్షం చిత్రపటానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భిక్షం కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం సీపీఎం సీనియర్ నాయకులు కొప్పుల రామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ...మంగళ గూడెం గ్రామ అభివృద్ధికి నిరంతరం విశేష కృషి చేసిన మహనీయుడు బొడ్డు బిక్షం అన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో క్రాంతి పథకంలో భాగంగా 30% నిధులు గ్రామం నుంచి,70% నిధులు ప్రభుత్వం నుంచి కేటాయించే పద్ధతి ఉండటంతో ప్రజల నుంచి చందాలు వసూలు చేసి తీర్థాల బ్రిడ్జి నిర్మించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి బిక్షమన్నారు.తీర్థాల బ్రిడ్జి నిర్మించడంతో మంగళ గూడెం,పోలిశెట్టి గూడెం,మద్దివారి గూడెంతో పాటు పలు తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు .మంగళ గూడెం గ్రామంలో పాఠశాలను,హై స్కూల్ గా అప్డేట్ చేసేందుకు భిక్షం చేసిన కృషి మరువలేనిదన్నారు.తీర్ధాల మేజర్ పంచా యతీని కాంగ్రెస్ చేతుల్లో నుంచి వామపక్షాలు గెలుచుకోవడంలో బిక్షం కృషి అమోఘం అన్నారు.మంగళ గూడెం ప్రాంతంలో కూలీ పోరాటాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించాడని తెలిపారు.పెత్తందారులను వ్యతిరేకించడంతో అనేక కేసులు బనాయించి,పోలీసులతో చిత్రహింసలు పెట్టించిన కూడా ఎర్రజెండాను వీడని వీరుడు,మార్క్సిజం పట్ల అంచలంచల విశ్వాసం కల వ్యక్తి అన్నారు.సిపిఐ (ఎంఎల్)న్యూ డేమో క్రసీ విధానాలు నచ్చకపోవడం,నాయకత్వం నిరంకుశ పోకడల వలన 2005 సంవత్సరంలో సీపీఎం పార్టీలో చేరి అప్పటినుంచి సీపీఎంలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం రూరల్ మండల,పాలేరు డివిజన్ స్థాయిలో పనిచేసాడని తెలిపారు.అలాగే ఎన్నారం నీటి సంఘం సభ్యుడిగా పని చేశాడన్నారు.భిక్షం ఆశయ సాధనకు మంగళ గూడెం యువత కృషి చేయాలని కోరారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ సభలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్,మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్,సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,సీపీఎం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,వడ్లమూడి నాగేశ్వరరావు, కొప్పుల ఉపేందర్,ఏపూరి లింగయ్య,పాలాది నారాయణ,నర్రా కిషన్,పోలూరి శ్రీనివాసరావు,యండపల్లి ఉపేందర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### -కష్టపడితేనే ఫలితాలు వస్తాయి
### -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్షాలు తమ ఉనికి కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేయాలని నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ బలంగా ఉండాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలతోనే పునాది పడాలని అన్నారు. బ్లాక్ స్థాయిలో పనిచేసే నాయకులను కార్యకర్తలను జిల్లా నాయకత్వం మంత్రులు గమనిస్తున్నారని కష్టపడే వారిని తప్పకుండా వారు గుర్తిస్తారని అన్నారు. మొదటి విడతలో పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా ను గుర్తించి వారి ఓట్లు కూడా రాబట్టాలని సూచించారు. అదేవిధంగా రెండవ, మూడవ విడత పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో లోకల్ గా చర్చలు జరుపుకొని ఏకగ్రీవాలకు ప్రాధాన్యత నివ్వాలని అందుకు జిల్లా నాయకత్వ సహాయ సహకారాలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు టిపిసిసి ఆదేశానుసారం గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు మండలాల్లో మండల అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్య పనికి,వృధా అవుతున్న తాగునీరు

### -కిలోమీటర్ వరకు వరదలా పారుతున్న తాగునీరు
### -పట్టించుకోని సంబంధిత అధికారులు





వైరా రూరల్(సూర్య న్యూస్):-

నీరు అమూల్యం అని ప్రచారం చేసే ప్రభుత్వ శాఖలే ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా అంటూ రోడ్డు వెంట వెళుతున్న ప్రయాణికులు పాదచారులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పాలడుగు నుంచి వల్లపురం వెళ్లే కూడలి వద్ద ఇటీవల విద్యుత్ శాఖ వారు వల్లాపురం సబ్ స్టేషన్ నుండి గరికపాడు 33 కెవి లైన్ నిర్మాణ పనిలో భాగంగా స్తంభాలు వేసే క్రమంలో మిషన్ భగీరథ నీరు పైపు మీద స్తంభం వేశారు నాటి నుండి నేటి వరకు సుమారు నెలరోజులు నుంచి మిషన్ భగీరథ నీరు వదిలినప్పుడల్లా భారీ ప్రవాహంతో దాదాపు కిలోమీటర్ వరకు నీరు వృధా అవుతుంది.ఈ క్రమంలో స్థానికులు ప్రక్కన ఉన్న షాపుల యజమానులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేస్తున్న ఫలితం లేదని అంటు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భారీ ప్రవాహంతో వృధాగా పోతున్న తాగునీటిని అరికట్టి చుట్టుపక్కల గ్రామ ప్రజలకు సరిపడినంత తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## మానే ప్యానల్ కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి

- మానే ప్యానల్ కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి
- ఎమ్మెల్సీ తాతా మధు..
- భద్రాచలానికి భద్రత కావలి...
- బండారు రవికుమార్..

12లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 06 డిసెంబర్ 2025



# ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలను ఉపేక్షించొద్దు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- నామినేషన్, చెక్‌పోస్ట్‌ల పరిశీలన

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)**
పంచాయతీ ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టే రీతిలో నగదు, మద్యం, లేదా ఇతర వస్తువులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం సాగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు ఆయన శుక్రవారం రేగళ్ల గ్రామాన్ని సందర్శించారు.

మిగతా 8లో

# పతాక నిధికి ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తొలి విరాళం
- సాయుధ దళాల దినోత్సవం



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం నిర్వహించిన సాయుధ దళాల దినోత్సవ పతాక నిధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తొలి విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న సైనికుల కోసం పతాక నిధికి ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించడం దేశభక్తి, సామాజిక బాధ్యతకు ప్రతీక అని తెలిపారు.సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితుల్లో సేవలు అం దిస్తున్న భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సిబ్బంది త్యాగాలను ప్రతి భారతీయుడు గౌరవించాలని అన్నారు. వీరి కుటుంబాల సంక్షే మం కోసం పతాక నిధి వినియోగించబడుతుందని పేర్కొంటూ జిల్లా ప్రజలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక వర్గాలు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛం ద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని విరాళా లు అందించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ల కుటుం బాల పట్ల సమాజం అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.పతాక నిధి ద్వారా వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు, సేవలలో గాయపడిన రక్షణ సిబ్బందికి ఆర్థిక సహాయం అందించబడుతుందని వివరించారు.

మిగతా 8లో

# సమిష్టి కృషితో ఏరియా లక్ష్యాలు సాధించాలి

- డైరెక్టర్ పి అండ్ పి
- మణుగూరు ఏరియాను సందర్శన



**మణుగూరు రూరల్, సూర్య(మేజర్ న్యూస్)**
సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి అండ్ పీ) కొప్పుల వెంకటేశ్వర్లు అధికార పర్యటనలో భాగంగా శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 2025-26 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 76 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలని తెలియజేశారు.అనంతరం కేసిహెచ్పి లో బెల్ట్ లోడింగ్ సిస్టమ్ ప్రక్రియను, అలాగే ఓసి-2, ఓసి-4, మణుగూరు ఓసి గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తి కి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతూ ఉంది. కావున, సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్ర భాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 2025-26 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో జిఎం(సర్వే) ఎన్. రాఘవేంద్ర రావు, ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి ఎం. శ్రీరమేశ్ , డిజిఎం (కేసిహెచ్పి) ఆర్ ఎస్. గౌడే , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్ర రావు , మేనేజర్ పికేఓసి-2 సురేశ్ కుమార్, మేనేజర్ ఓసీ-4 రమణ రెడ్డి , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు , ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్ , ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ బోర్డు నిర్లక్ష్య వైఖరి వీడాలి

- నేడు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష
- టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్ జీ 1 జిఎం ఆఫీస్ ముందు ఒకరోజు నిరసన దీక్ష చేపట్టనున్నట్లు టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రామవరం టీబీజీకేఎస్ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కాపు కృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సిం గరేణి కార్మికుల పట్ల యాజమాన్యం మెడికల్ బోర్డు పైన వ్యవహరిస్తున్న శైలికి నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష

మిగతా 8లో

సూర్య www.suryaa.com

## ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలను ఉపేక్షించొద్దు

మొదటి పేజీ తరువాయి

లపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది, ఎన్నికల అధికారులను సంప్రదించి, నామినేషన్ స్వీకరణ విధానంపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ చెక్‌పోస్ట్‌కు చేరుకొని వాహన తనిఖీలను పరిశీలించారు. అక్కడ వాహనాలను ఎలా తనిఖీ చేస్తున్నారో, నమోదు చేస్తున్న వివరాలు సరిగ్గా ఉన్నాయో తెలుసుకోవడం కోసం తనిఖీల రిజిస్టర్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమాచారం నమోదు చేయడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులన్నింటిలో రోజువారీ వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతున్నాయని, ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ఏ అక్రమ చర్యలను కూడా సహించబోమని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బానోత్ సాలి

**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని 2ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ సాలి, నాలుగు వార్డ్ మెంబర్స్ నామినేషన్ బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎండీ హుస్సేన్ అధ్వర్యంలో శనివారం వేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకామిటీ మజీ డైరెక్టర్ తమ్మీ శెట్టి అశోక్, బుద్ధి మధుసూదన్ రావు, ప్రభాకర్, బానోత్ సోమ్లా, తమ్మీ శెట్టి నాగమణి,కిరణ్ సాహు, లల్లూ, సాగర్, నాగరాజు, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

## మామకన్ను గ్రామపంచాయతీ ఏకగ్రీవం

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
గుండాల మండల పరిధిలోని మామ కన్ను గ్రామపంచాయతీ సర్పంచ్ ఏక గ్రీవం అయింది. అన్ని పార్టీల సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఏ పార్టీకి సంబంధంలేని కల్తీ రజితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమె శుక్రవారం నామినేషన్ దాఖలు చేసింది.



## పతాక నిధికి ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రతి సంవత్సరం సాయుధ దళాల దినోత్సవం సందర్భంగా ఈ నిధి సేకరణ ద్వారా దేశ రక్షణ వ్యవస్థ పట్ల ప్రజల సమగ్రత, ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి ఎం చంద్రశేఖర్, వింగ్ కమాండర్ రిటైర్డ్ సురేందర్, ఆర్మీ రిటైర్డ్ సుభాని, కృష్ణమూర్తి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వనవాసికి రిఫ్రిజిరేటర్ వితరణ

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)**
చర్ల కు చెందిన ఆదర్శ రైతు జవ్వాది జయకుమార్ సతీమణి జవ్వాది సాయి లక్ష్మి నాలుగవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మండల కేంద్రంలోని కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి రిఫ్రిజిరేటర్ వితరణగా అందించారు. విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు పండ్లు మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ చర్ల శాఖ గౌరవ సలహాదారు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ జయ కుమార్ సాయి లక్ష్మీ దంపతులు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారని వారి కుమారులు వెంకటేశ్వర బాబు, నరేంద్రబాబు, రవికుమార్, సత్యనారాయణ, మురళీకృష్ణ లు తల్లిదండ్రుల అడుగుజాడల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి విలువైన స్థలం ఇవ్వడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన వస్తువులను.విద్యార్థి నిలయానికి ఇన్వర్టర్, బ్యాటరీ, రిఫ్రిజిరేటర్ లను ఇచ్చి దాతృత్వం చాటుకున్నారన్నారు. విద్యార్థులు దాతల స్ఫూర్తితో చక్కగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జవాది కుటుంబ



సభ్యులు రవికుమార్, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, పామర్తి కౌశిక్, గురుదేవ్ విద్యాలయం ప్రిన్సిపల్ హెచ్ జి వి ప్రసాద్,వనవాసి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, పెద్దాడ ఆశాలత,ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు,కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ అధ్యక్షుడు తాటిపాపారావు, ఉపాధ్యక్షుడు గోగికార్ రామ లక్ష్మణ్,సహకోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, బంద స్వరూప రాణి,లవణ్ కుమార్ రెడ్డి, పాసికంటి శ్రీదేవి,నిలయ ప్రముఖ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్లక్ష్య వైఖరి వీడాలి

మొదటి పేజీ తరువాయి

ఆర్ జీ వన్ జీఎం ఆఫ్ ఎదుట శనివారం ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్నప్పుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 80% సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుడేషన్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో ఆరు బోర్డులు మాత్రమే నిర్వహించి అందులో ఒక బోర్డ్ రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ వారికి నిర్వహించి ఎనిమిది నెలలు పైబడి అన్‌ఫిట్ లో ఉంచబడిన కార్మికులను 55 మందిలో ఐదుగురు మాత్రమే అన్‌ఫిట్ చేయడం అన్యాయమన్నారు. అదే విధంగా గుండె జబ్బులు పెరాల్సిస్, మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్‌ఫిట్ లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 130 బోర్డుకు పిలిచి సుమారు 23 మందిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దుర్మార్గమన్నారు.తీవ్ర దీర్ఘ కాల వ్యాధులతో నడవలేని స్థితిలో మరియు కదలలేని స్థితిలో ఉన్న కార్మికులను ఫిట్ చేయడం మరియు ఫిట్ ఫర్ సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఇవ్వడం అన్యాయమన్నారు.ఇటువంటి పరిస్థితుల పట్ల గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తూ మెడికల్ బోర్డు సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నాయని విమర్శించారు. జులై, నవంబర్ నెలలో నిర్వహించిన మెడికల్ బోర్డులలో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని సవరించడానికి మళ్ళీ ఒక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఫిట్ చేసిన కార్మికులందరినీ బోర్డు కు పిలువాలని డిమాండ్ చేస్తూ ఆర్ జి 1 ఏరియా జి ఎం ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ దీక్ష కు టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తమ్ము శ్రీనివాస్, ఈశ్వర్, బోరింగ్ శంకర్, ప్రసాద్, అశోక్ వెంకటేశ్వర్లు, జివన్ శ్రీనివాస్, ఆంజనేయులు, సూరజ్, సూర్యనారాయణ, అనుదీప్, రాజేష్, భాస్కర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**
ఈనెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పని చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు.రూ 2 లక్షల రైతు రుణమాఫీ,ఎకరానికి రూ12వేల రైతు భరోసా,రైతు బీమా, సన్నధాన్యానికి క్వింటాకు రూ500 బోనస్ వంటి పథకాలను చేపడుతున్నదన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ గృహాలు



వంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం,బద్ది కిషోర్, సాధం రామకృష్ణా రావు,కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్,వై వెంకటేశ్వర్లు, తుమ్మల శివారెడ్డి,కొమరరాజు విజయ్,పిట్టల రాము, షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,బత్తుల వెంకటేశ్వర్లు, ఆవుల మధు,వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య, కటుకూరి శేఖర్,కొత్తపల్లి రవి, ధర్మసోత్ ఉపేందర్, అలెక్స్, నాయక్, అశోక్,బండి నాగరాజు,ఎస్ కే భాషా, చింతల చెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రుల బాటలో "తనయుడు"

- ప్రజా సేవే నా జీవిత లక్ష్యం
- అభివృద్ధి నా బాధ్యత.... సర్పంచిగా గెలిపించండి
- నందా తండా సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



తండ్రి మాలోత్ హరిలాల్ మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ గా, తల్లి లక్ష్మి మాజీ సర్పంచిగా, పనిచేయటం వలన ఆ కుటుంబంలో రాజకీయాలతో అనుభవం ఉండటంతో పాటు (బీటెక్) గ్రాడ్యుయేట్ పూర్తిచేసి చదువుకున్న విద్యావంతుడిగా , స్థానికులందరికి సుప రిచితుడుగా చిన్నతనం నుండే బల రాంకు రాజకీయాల్లో తల్లిదండ్రుల ద్వారా ఓనమాలు నేర్చుకొని, రాజకీయాలతో అవగాహన కలిగి ఉండటం, ప్రజలతో మమేకమై, ముఖంలో చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ కలుపుకొని పోయే మనస్తత్వం ఆయనకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. తల్లిదం డ్రుల ఆశీర్వాదాలు తో పాటు పెద్దలు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు , మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు , మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి ఆశీస్సులతో మండలంలోని నంద తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. బలరాం గెలుపు ఖాయం అంటూ ఆయనను ప్రజ లు ఆశీర్వదిస్తు న్నారు .ఈ సందర్భంగా సూర్య దినపత్రిక పలకరించగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నా బాధ్యత నన్ను సర్పంచ్ గా గెలిపించం డని, మన గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలన్నిటిని తాను గెలిచిన తర్వాత తూచా తప్పకుండా పరిష్కరిస్తానని ప్రజలకు ఈ సందర్భముగా హామీ ఇస్తున్నానని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన 24/7 గంటలు ప్రజల కోసం పనిచేస్తానని, ప్రజాసేవే నా జీవిత లక్ష్యం అని ఆయన అన్నారు.



## ఘనంగా అఫ్జల్ భాషా 73వ జయంతి

- విద్యారంగమే..దైవంగా
- తండ్రి అడుగుజాడల్లో తనయులు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, విద్యావేత్త, దూరదృష్టి గల మహా మనిషి స్వర్గీయ అఫ్జల్ బాషా 73వ జయంతిని పైలట్ కాలనీ స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఖాదర్, చైర్మన్ యూసఫ్, డైరెక్టర్ సమీనా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా అఫ్జల్ బాషా చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాషా జయంతిని పుర స్కరించుకొని కేక్ కట్ చేశారు. అందరూ కలిసి స్మృతిని గౌరవిస్తూ ఆయన చూపిన విలువలను కొనసాగించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. సాదాసీదా జీవనం, క్రమశిక్షణ, నిబద్ధత, విద్యారంగానికి చేసిన సేవలను విశదీకరించారు.తండ్రి అడుగుజాడల్లో కుమారులు విద్యారంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ.. నేడు జిల్లా వ్యాప్తంగా దూసుకుపోతున్నారు.




# పార్టీకి చెడ్డపేరు తెస్తే సహించేది లేదు

- అభివృద్ధి కోసమే పోటీలో కాంగ్రెస్
- కావాలనే ఎమ్మెల్యేని అబాసుపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు
- మండల పార్టీ అధ్యక్షులు నవీన్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**



స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెస్తే సహించేది లేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే స్థానిక ఎమ్మెల్యే ను అబాసుపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.శుక్రవారం హనుమాన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూరు మండలంలోని సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కుంటుపడిం దని...అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీపీఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కలబోయిన మాధవరావును సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందన్నారు.సమితి సింగారం పంచాయతీలో తెలుగు దేశం పార్టీ బలపర్చిన బచ్చల భారతి గెలవలేక కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని ప్రచారంలో తిరగడాన్ని నవీన్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీతో కుమ్మక్కై వార్డు మెంబర్లను కూడా భయ పెట్టడం జరిగిందని ఆరోపించారు. పది సంవత్సరాలు సర్పంచ్ గా ఉండి కనీసం పారిశుద్ధ్యంపై కూడా పనిచేయని ఆమెను ప్రజలు నమ్మర న్నారు. పార్టీలో ఉండి ఎవరైనా సరే ద్రోహం చేయాలని చూస్తే అధిష్టానా నికి ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు,కాటబోయిన నాగేశ్వరరావు, పోలమూరి రాజు, సామా శ్రీనివా సరెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కురం రవి, సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వరలక్ష్మి, రాంబాబు, రామిరెడ్డి, సత్యనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దరఖాస్తు రుసుము కొరకు జోలే పట్టిన బానోత్ బద్రి

- గ్రామంలో భిక్షాటన చేసిన నగదుతో సర్పంచ్ స్థానానికి నామినేషన్
- చర్చనీయాంశంగా మారిన బద్రి దంపతులు,కాంగ్రెస్ నాయకుల భిక్షాటన

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**



మండలంలోని కాకర్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం విచిత్ర సంఘటన చోటుచేసు కుంది. కాకర్ల గ్రామ పంచాయతీకి జరిగే ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి పోటీ చేసేందుకు నామినేషన్ దరఖాస్తు పత్రానికి రుసుము(ఫీజ్)కొరకు బానోత్ బద్రి అనె మహిళా దంపతులు గ్రామంలోని దుకాణాల వద్ద భిక్షాటన చేసారు. నామినేషన్ లు వేసే సమయంలో సర్పంచ్ స్థానానికి పోటీపడే అభ్యర్థి జోలే పట్టి యాచిస్తుండడం మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది. జూలూరు పాడు మండలంలోని కాకర్ల పంచాయతీ దుబ్బ తండా గ్రామానికి చెందిన బానోతు బద్రి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తన భర్త శ్రీను తొ కలసి గ్రామంలోని దుకాణాల్లో జోలే పట్టి అడుక్కుని నామినేషన్ రుసుము చెల్లించి సర్పంచ్ స్థానానికి నామినేషన్ పత్రం సమర్పిం చింది. బద్రి చేపట్టిన వినూత్న కార్యక్రమాన్ని మండల ప్రజలకు చర్చనీయాంశంగా మారింది. మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి ఏకగ్రీవాలతో లక్షల రూపాయలు కుమ్మరించి పదవిని దక్కిం చుకుంటున్న సందర్భాలను వార్తల్లో ప్రసార మాధ్యమాల్లో చూస్తున్నాం. అందుకు భిన్నంగా వినూత్న రీతిలో నామినేషన్ దరఖాస్తు ఫీజు కొరకు మహిళ సర్పంచ్ అభ్యర్థి బద్రి భిక్షాటన చేయడం,ఎన్నికల్లో తనను గెలిపించాలని జోలే పట్టి అభ్యర్ధించడం ద్వారా ప్రత్యేకత సంతరిం చుకుంది. బద్రి 2019 లొ జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి 506 ఓట్లను సాధించి ఓటమి చవిచూసింది. ఎన్నికల పోటీలో నిలి చేందుకు ఆర్థిక స్తోమత లేక భిక్షాటన చేస్తూ రూ 3వేలు సమకూర్చానని,సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఎలాంటి స్వార్థానికి ప్రలోభా లకు లొంగకుండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తానని బద్రి చెప్పారు. గ్రామ



ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలి పించాలని బానోత్ బద్రి వేడుకున్నారు. నామి నేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని గోపి, అల్లాడి నరసింహా రావు, పాతర్లపాటి సతీష్, గోసు రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తేజస్ అయాన్ అన్నప్రాసన వేడుకలు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**



పట్టణ ప్రముఖులు.. అవీవ్ నర్సరీ అధినేత భరద్వాజ రాంబాబు లక్ష్మి దంపతుల మనవడు, సంతోష్ అనూష దంపతుల తనయ చిరంజీవి భరద్వాజ తేజస్ అయాన్ అన్నప్రాసన వేడుకలు మండలపల్లి లోని అవీవ్ నర్సరీ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ అన్నప్రాసన వేడుక జరుపుకుంటున్న చిన్నారి తేజస్ అయాన్ ను కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు ఆశీస్సులు అందజేశారు. ఈ క్రమంలోనే మనవడి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అవీవ్ నర్సరీ అధినేత భరద్వాజ రాంబాబు లక్ష్మి దంపతులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె వి సత్యనారాయణ, గౌడ సంఘం అధ్యక్షులు బందం శ్రీనివాసరావు, గౌడ సంఘం నాయకులు యార్లగడ్డ బాబు, యార్లగడ్డ పోలారావు, నాయుడు సుబ్బారావు, పానుగంటి చిట్టిబాబు తదితర గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పూబెల్లి సర్పంచ్ బరిలో బిజెపి అభ్యర్థి

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

గ్రామ పంచాయతీ ల ఎన్నికల్లో భాగంగా ఇల్లందు మండలం పూబల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ గా బీజేపీ మహిళా మోర్చ నాయకురాలు మోకాళ్ళ శిరీష నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ లు మాట్లాడుతూ శిరీష గెలుపు ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత,పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి,కార్యదర్శి రాజ్ కుమార్,యువమోర్చ నాయకులు సందీప్ పాల్గొన్నారు.

## తెలుగు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

**- ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**

**ఇల్లందు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు సబ్జెక్టు బోధించుటకు అతిథి అధ్యాపకుల అప్లికేషన్ల స్వీకరణకై కళాశాల ప్రిన్సిపల్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఎంఏ తెలుగు,55% (ఎస్ సి/ ఎస్ టి 50% ), నెట్, సెట్ పి హెచ్ డి అదనపు అర్హతలతో పాటు బోధన అనుభవమునకు అధిక ప్రాధమిక ఇవ్వబడునని మంగళవారం ఉదయం 10 గంటలకు తమ వర్జినల్ సర్టిఫికేట్ తో వచ్చే డెమోకు హాజరు కాగలరని తెలియజేశారు.



## 6వ బెటాలియన్ లో వార్షిక కవాతు ప్రదర్శన

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**

మండలపరిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్ లో వార్షిక తనిఖీ లో భాగంగా బెటాలియన్ హెడ్ క్వార్టర్ మైదానంలో బెటాలియన్ పోలీసు సిబ్బందిచే కవాతు(పరేడ్) ను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి హాజరై పరేడ్ ను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది నైపుణ్యం, క్రమశిక్షణ, ప్రజా సేవలో పరిపూర్ణత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే అధికారులు ,సిబ్బంది తమ తమ విధులలో , భద్రతాపరమైన కార్యకలాపాల్లో మరింత బాధ్యతతో, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని సూచించారు. పరేడ్ అనంతరం పోలీసు సిబ్బంది యొక్క కిట్ ను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గుండాల సర్పంచి అభ్యర్థిగా బీకోజి నామినేషన్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**



గుండాల గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి వాంకుడోత్ బీకోజీ ( అజయ్ ) శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే ఖదీర్, అశోక్, పాంబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే తెలుగు దేశం, టీఎన్టీయూసీ మిత్రపక్షాల మద్దతు

**-తెలుగుదేశం పార్టీ,టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు**

**బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్)**



మండలపరిధిలోని సారపాక గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శివ రాంకిషోర్ నాయక్ కు తెలుగుదేశం పార్టీ, టిఎ న్టియుసి మిత్రపక్షాలు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నామని టిఎన్టియుసి రాష్ట్ర నాయ కులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోటు రంగారావు పేర్కొన్నారు. సారపాకలోని టిఎ న్టియుసి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ ఇంటి ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన గత పది సంవత్సరాలలో సారపాకలో స్థానిక ఎన్నికలు నిర్వహించలే దని, తొలిసారి స్థానిక ఎన్నికలలో మొదటి దశలో భాగంగా సారపాక గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలప రిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.గతంలో ఇక్కడ పనిచే సిన సర్పంచ్ గత పది సంవత్సరాల నుండి స్థానికే తరుడిగానే జీవిస్తున్నారని ప్రస్తుతం ఎన్నికలు నిర్వహిస్తున్నారని ప్రకటించిన తర్వాత వచ్చి ఎన్నికల్లో పోటీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.స్థానికంగానే ఉంటూ ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడంలో తన వంతు సహకారం అందిస్తున్న శివరాం కిషోర్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత పది ఏళ్లలో చేయలేని అభివృద్ధి ని కిషోర్ నాయక్ ను గెలిపించడం ద్వారా సాధించవచ్చన్నారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి మిత్రపక్ష నాయకులు వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర రావు, టిఎన్ టి యు సి చైర్మన్ గల్లా నాగభూషయ్య, టిడిపి నాయకులు కన్నదారి రమేష్, గుంటుపల్లి రామకృష్ణ, టి ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రీ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

- **డిఎంఅండ్ హెచ్ ఓ తుకారాం రాథోడ్**

**భద్రాచలం ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**



ఏజెన్సీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ దవాఖానాలోనే కాన్పులు అయ్యేలా వైద్య సేవలు అందించాలని, జిల్లా వైద్యాధికారి తుకారం రాథోడ్ అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే వైద్యాధికారులు, సిబ్బందిపై వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం డివిజన్ లెవెల్ వైద్య ఆరోగ్య సిబ్బందితో వైద్యం పరంగా గిరిజన గ్రామాల్లో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వైద్యాధికారులు, సిబ్బంది వ్యాధుల పట్ల ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పించాలని, ఆయన సూచించారు.డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విష జ్వరాల బారిన నుండి గిరిజన కుటుంబాలను కాపాడాలన్నారు. గిరిజన పల్లెల్లో గిరిజన కుటుంబాల ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినుండి రక్త నమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ తర్వాత వైద్యం అందించాలని ఆదేశించారు.గర్భిణీ స్త్రీల నమోదు 100% పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, ప్రతి గ్రామంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, మలేరియా, టీబి వ్యాధి సోకిన వారు ఎవరైనా ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు . ఈనెల 18 నుండి 31వ తేదీ వరకు ప్రతి గిరిజన గ్రామంలో ఇంటింటికి తిరిగి బిసిడిసి సర్వే ముమ్మరంగా చేపట్టాలన్నారు. ప్రతి నెల 14న, ప్రతి సబ్ సెంటర్లలో హెల్త్ మేళ తో పాటు ప్రతి నెల మూడవ శనివారం జనని ఆరోగ్య సమితి కమిటీ సమావేశాలు జరిపి అవగాహన కల్పించాలని అన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సీకి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, గుంతల్లో నీరు నిలువ ఉండకుండా ఏజెన్సీ ఏరియాలో గిరిజన ప్రజలకు అవగాహన కల్పించాల ని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడి ఎం హెచ్ ఓ డాక్టర్ సైదులు, డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయం ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ అగ్నిప్రమాద అవగాహన



**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాచలంలోని క్రాంతి విద్యాలయంలో శుక్రవారం మాకు డ్రిల్, అగ్ని ప్రమాద అవగాహన కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా భద్రాచలం ఫైర్ స్టేషన్ అధికారి జి. శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వెంటనే అలర్ట్ చేసే పద్ధతులు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానం వంటి అంశాలను తెలియజేశారు.అగ్నిప్రమాదం జరిగినప్పుడు సమయాన్ని వృథా చేయకుండా ఎలా స్పందించాలో, సురక్షితమైన ప్రదేశానికి ఎలా చేరుకోవాలో, చిన్నపాటి అగ్ని ప్రమాదాలను నివారించడానికి అనుసరించాల్సిన సులభమైన పద్ధతులను శ్రీనివాస్ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. అనంతరం ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో ఎలా బయటపడాలో ప్రయోగాత్మకంగా చూపించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఫైర్ సేఫ్టీ పట్ల అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం. అగ్నిమాపక శాఖ అందించిన ఈ శిక్షణ వారి భవిష్యత్తుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది” అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ లీడింగ్ ఫ్యాక్టరీ బి. కే రామిరెడ్డి ,రాజాబాబు ,ఎల్. శివాజీ, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు



## ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు

**-నామినేషన్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పి అబ్దుల్ రహమాన్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని సర్పంచ్ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ సందర్శించారు. కొమ్ముగూడెం,పడమట నరసాపురం,కాకర్ల, గుండెపుడి, జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ జరుగుతున్న తీరుపై కేంద్రాల్లోని ఆర్ఓ లను డిఎస్పి అబ్దుల్ రహమాన్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ దరఖాస్తులు సమర్పించే అభ్యర్థులు కేంద్రాల వద్ద గుంపులుగా ఉండవద్దని, పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ దొబ్బల శ్రీలక్ష్మి ,ఎస్సై బాదావత్ రవి, పోలీస్ సిబ్బందికి సూచించారు.

## అయ్యప్ప దీక్షా దారుల ఇరుముడి



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో అయ్యప్ప దీక్షాదారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు పొదిల రాము రణం శేఖర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మాధవన్ నంబూద్రి గురుస్వామి చే మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్వంచ శ్రీనివాస్ భజన బృందం ఆలపించిన అయ్యప్ప సంకీర్తనలతో మర్కోడు గ్రామం మారుమోగింది.శుక్రవారం ఉదయం ఇరుముడలతో స్వాములు గ్రామ పుర వీధుల్లో ఊరేగింపుగా శబరిమలైకి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి నవీన్, తాళ్లపల్లి రవికుమార్ తాళ్లపల్లి శేఖర్, ఆరేళ్ల లక్ష్మీనారాయణ, కుర్ర కిరణ్,వగలబోయిన మహేష్, రామడుగు సాయి, కిరణ్, గంధసిరి,రణదీప్, బానోత్ నాగేశ్వరరావు, వగలబోయిన రాంబాబు, రామడుగు నరసింహాచారి, బూర్న వినయ్ కుమార్, కొమరం వెంకటేష్, పాయం సంతోష్, కొమరం బాబురావు, కొమరం నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే మంత్రంగా కొలపిన్ని మానస ప్రచారం



**-మానస కు పెరుగుతున్న ఆదరణ**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో సీపీఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కలబోయిన మాధవరావు మరియు 5వ వార్డు అభ్యర్థి కొలపిన్ని మానస ప్రచారంలో దూసుకుపోతున్నారు.



గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తుకు, అదేవిధంగా ఐదవ వార్డ్ మెంబర్ గౌను గుర్తును తీసుకెళ్లి ఓటును అడుగుతూ ప్రజలతో మమేకమై కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

# పదునెట్టాంబడికాధిపతియే.. శరణమయ్యప్ప

**-అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన శివాలయం పీఠం**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల శివాలయం పీఠంలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాకయ్య గురుస్వామి, అర్చకులు బాలాజీ శర్మ నేతృత్వంలో అత్యంత వైభవంగా ..భక్తి శ్రద్ధలతో జరిగింది. గురువారం రాత్రి శివాలయం పీఠంలో అయ్యప్ప దీక్షా పరులు వర్రే వెంకటేశ్వరరావు ( కిరణ్), కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, నిమ్మనగోటి పుల్లారావు, నిమ్మనగోటి అఖిల్ స్వాముల ఆధ్వర్యంలో అర్చకులు బాలాజీ శర్మ కలశాలు పెట్టి వేద మంత్రోచ్చారణతో అంగరంగ వైభవంగా మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన హరిహర సుతుడు తన్మయత్వం చెందేలా శరణం శరణం అయ్యప్ప.. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భజన కీర్తనలతో స్వాములు, భక్తులు పరవశించిపోయారు. పీఠంలో మాలలు ధరించిన స్వాములు అయ్యప్పస్వామి గీతాలతో భజనలు చేస్తుంటే వీక్షించే భక్తులు అయ్యప్పస్వామి నామస్మరణ చేస్తుంటే శివాలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నుకలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, మోర్ శ్రీను, సత్తి,



మోహన్ లాల్, సదానందం, కన్నె, కత్తి, గద, పెరు స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవ

**- హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ శివప్రశాంత్**

**- హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవని హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ శివప్రశాంత్ అన్నారు. శుక్రవారం హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ ఆవరణలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ ప్రతీ ఏటా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. రక్తం ఇవ్వడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. సమాజహితం కోసం అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తొలుత హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ కొత్తగూడెం బీఎం శివప్రశాంత్ స్వయంగా బ్లడ్ డొనేట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ (ఆపరేషన్స్) మేనేజర్ కొత్త వంశీ, జి.మనోజ్ కుమార్,




లెక్కల సంపత్, బ్యాంక్ ఆర్.ఎం. మేక శ్రీకాంత్, అగ్రి డిపార్ట్మెంట్ క్లస్టర్ హెడ్ కోటేశ్వరరావు, క్రెడిట్ కార్డ్ అసిస్టెంట్ మేనేజర్ యెర్రా లింగేష్, ట్రాక్టర్ లోన్స్ ఎస్ఎం అరుణ్ కుమార్, అగ్రి డిపార్ట్మెంట్ ఎస్ఓ ఉపేంద్ర, యెర్రా సర్వేష్, బ్యాంకు సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ వినోద్ కుమార్ నామినేషన్

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని ముక్కంపాడు తండా గ్రామ పంచాయతీకి చెందిన బిజెపి మండల యువమోర్చా అధ్యక్షుడు. బిజెపి బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ పదవికి మొదటి నామినేషన్ శుక్రవారం దాఖలు వేశారు. పార్టీ నాకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సేవకు ఉపయోగించి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుచుకొని, బిజెపి జెండాను ఎగరవేయటం లక్ష్యమని వినోద్ కుమార్ తెలిపారు. పార్టీ నాయకుల ఆశీర్వాదం. గ్రామస్తుల మద్దతుతో విజయాన్ని సాధించగలనన్న నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామ నాయకులు బానోత్ మంగీలాల్ నాయక్, బానోతు లావణ్య పాల్గొన్నారు.

## సమితి సింగారం ప్రచారంలో ..మాజీ ఎమ్మెల్యే రేగా



**సమితి సింగారం ప్రచారంలో ..మాజీ ఎమ్మెల్యే రేగా**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక ఎన్నికల ప్రచారంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు దూకుడు పెంచారు. మణుగూరు మండలం లోని సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీలో సీపీఎం పార్టీ మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గుండి గౌరి తో పాటు వార్డు మెంబర్ల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం విస్తృతంగా ప్రచా రం నిర్వహించారు.సమితి సింగారంలో విజయదుందుభి మ్రోగిస్తామని ధీమా వ్యక్తంచేశారు.








# మానే ప్యానల్ కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి

- మానే ప్యానల్ కు ఓటేసి భద్రాచలాన్ని కాపాడుకోండి
- ఎమ్మెల్సీ తాతా మధు..
- భద్రాచలానికి భద్రత కావాలి...
- బండారు రవికుమార్..

**భద్రాచలంఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి సిపిఎం,జిడిపి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మానే రామకృష్ణను, అలాగే కూటమి వార్డ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించుకొని భద్రాచలాన్ని కాపాడాలని ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్యపాటి, ఆదివాసి జేఏసీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన కార్యకర్తల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బిజెపి కూటమి తరుపున బరిలో నిలిచిన అభ్యర్థుల సంగతి, వారి వ్యాపార, వ్యవహారాల గురించి స్థానికులకు అందరికీ తెలిసిందేనని ఆయన వ్యాఖ్యానించారు. మానే రామకృష్ణ ప్యానెల్ గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఎవరిని అడిగినా మానే మంచితనం గురించి చెబుతున్నారని ప్రశంసించారు. ఎవరెన్ని పార్టీలు మారినా, ఎన్ని అవతారాలు ఎత్తినా భద్రాచలంలో మానే రామకృష్ణ బీఆర్ఎస్ ని అంటిపెట్టుకొని నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు కూడా ప్రజాక్షేత్రంలోనే ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు సీటు రాకపోయినా తెల్లం వెంకట్రావు గెలుపులో మానే కృషిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని..బీసీలను మభ్యపెడుతూ వారి రిజర్వేషన్ అంశంలో నిలువునా మోసం చేసిందని ఆయన దుయ్య బట్టారు

**-భద్రాచలానికి భద్రత కావాలి - బండారు రవికుమార్**

సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలిచిన మానే రామకృష్ణ ఇతర అభ్యర్థులతో ఏ విషయంలో పోల్చి చూసినా ఉత్తముడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆయన విజయం దాదాపు ఖాయమైపోయిందని వెల్లడించారు. అక్రమ వ్యాపారాలు, అక్రమ దందాలకు పాల్పడిన వారు ఎన్నికల్లో పోటీ చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. భద్రాచలం సంస్కృతి చాలా గొప్పదని, ఇక్కడి రాజకీయాలు కూడా క్రమశిక్షణాయుతంగా ఉంటాయని అటువంటి ఈ క్షేత్రంలో దుర్మార్గులను ప్రజాక్షేత్రంలోకి రానివద్దని పిలుపునిచ్చారు. గంజాయికి, డ్రగ్స్ కు భద్రాచలం కేంద్రం కాకుండా చూడాలని తెలిపారు. రాజకీయాలకతీతంగా ఆలోచించి బిజెపి,టిడిపి,జనసేన కూటమిని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి వారికి తగు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముగ్గురు మంత్రులు జిల్లాలో ఉండి కూడా ఈ భద్రాచలానికి చేసింది లేదని ఆయన గుర్తు చేశారు

**-గ్రామాల్లో కేసీఆర్ చేయని పని లేదు - రాకేష్ రెడ్డి**

పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి పనులు చేశారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి వెల్లడించారు. కెసిఆర్ చేసిన మంచి పనులను గుర్తు చేశారు. పల్లెలు స్వర్గధామంలా మొన్నటి వరకు ఉంటే, రెండేళ్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధ్వాన స్థితిలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత ఉండటం కాంగ్రెస్ నేతలు నేడు హెల్మెట్లు పెట్టుకొని తిరగాల్సిన గత్యంతరం ఏర్పడిందని ఆయన ఏద్దేవ చేశారు. ఇక్కడి పరిస్థితులను గమనిస్తుంటే మానే గెలుపు దాదాపు ఖాయమైందని ఆయన జోష్యం చెప్పారు. భద్రాచలానికి రాముడు లాంటి రాజే కావాలని అది మానే రామకృష్ణ అని ఆయన వ్యాఖ్యానించారు

**-భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంపై కూటమి జెండా ఎగరాలి- గుండు శరత్**

భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంపై కూటమి జెండా ఎగరాలని గోండ్వాన దండకారణ్య పార్టీ రాష్ట్ర నాయకులు గుండు శరత్ పిలుపునిచ్చారు. ఉద్యమ పార్టీల కలయికతో కాంగ్రెస్,బిజెపి తదితర బూర్జువా పార్టీలు కొట్టుకపోవటం ఖాయమని ఆయన దుయ్యబట్టారు. బి.ఆర్ఎస్, సిపిఎం, జిడిపిల మ్యానిఫెస్టో ప్రజల మేనిఫెస్టో అని వ్యాఖ్యానించారు.

**-సర్పంచ్ అభ్యర్థిగా మానే దొరకటం మా అదృష్టం : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావులపల్లి**

భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మా కూటమి తరపున మానే రామకృష్ణ దొరకటం మా అదృష్టం అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ వెల్లడించారు.ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టుకొని ప్రజాక్షేత్రంలో మానే సేవలను గుర్తు చేశారు. డబ్బే ప్రధానం కాదని, మానే గెలుపును ఆపటం ఎవరి తరం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

**ప్రజల ఆశీర్వదిస్తే పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దుతా..మానే రామకృష్ణ**

భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం తాను సర్పంచ్ బరిలో నిలిచానని, ప్రజల ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థులను కూడా గెలిపించాలని ఆకాంక్షించారు. భద్రాచలం ప్రజలు ప్రేమ గల వారిని, ఇప్పటికే చాలామంది పెద్దలు, మహిళలు, యువతి, యువకులు తన గెలుపును కోరుకుంటున్నారని, ఇదే విషయాన్ని ప్రచార సందర్భంగా తనకు తెలుపుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ భద్రాచలం మండల కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజ్ సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు.



## బోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోదేం స్వరూప నామినేషన్ దాఖలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

టేకులపల్లి మండలం బోడు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోదేం స్వరూప శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. బోడు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని, పంచాయతీ ప్రజలు తనను గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బీజేపీ నాయకులు రేఖ రామచంద్రం, పోదేం సుధీర్, భూక్య సైదులు నాయక్,మాసిపాక రామస్వామి, పూణెం కృష్ణయ్య, కుంజ సాంబయ్య, ఇర్పా సమ్మయ్య, కొండారెడ్డి, ఈసం సత్యం, తాటి యశోద, బుర్ర నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి : పూజారి వెంకట్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నట్లు బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు పూజారి వెంకట్ తెలిపారు. మండలంలోని రామచంద్రునిపేట, బోడు, కొప్పురాయి, బర్లగూడెం, తదితర పంచాయతీల్లో శుక్రవారం జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. రామచంద్రునిపేట పంచాయతీ బీఆర్ ఎస్ అభ్యర్థి పడిగ సువర్ణ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు నాయకులు ఈసాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

**- డిఎస్పి ఆర్.సతీష్ కుమార్**

ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పాల్వంచ డి.ఎస్.పి ఆర్.సతీష్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కోడిపుంజుల వాగు గ్రామపంచాయతీ పరిధిలో కోడిపుంజుల వాగు గ్రామంలో డిఎస్పి, పాల్వంచ సిఐ కే.సతీష్ జరగబోవు గ్రామపంచాయతీ ఎలక్షన్లల నిర్వహణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పాటించవలసిన నియమాల గురించి పద్ధతుల గురించి సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా పోటీ చేయబోవు అభ్యర్థులు అదేవిధంగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి సర్పంచ్ అభ్యర్థి హరిశ్చంద్ర నాయక్ ను గెలిపించండి

**భద్రాచలం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

భద్రాచలం మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి అభ్యర్థి హరిచంద్ర నాయక్ పట్టణపరిధిలోని వివిధ కాలనీలలో శుక్రవారం ఓటర్లను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ క్రమములో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.టిడిపి,జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి గా సర్పంచి పోటీలో నిలిచిన హరిచంద్ర నాయక్ 5, 6వ వార్డుల్లో నిర్వహించిన ప్రచారం భారీ ఉత్సాహంతో సాగింది. ప్రతి ఇంటిని సందర్శించిన నాయక్ తన ఫుట్‌బాల్ గుర్తును ఓటర్లకు గుర్తు చేస్తూ, భద్రాచలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చే కార్యక్రమాలను స్పష్టంగా వివరించారు.ప్రజలలో విశేష ఆదరణ లభించింది తాను గెలిస్తే తన గౌరవ వేతనాన్ని పంచాయతీ అభివృద్ధికే కేటాయిస్తానని, పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన ఓటర్లకు హామీ ఇచ్చారు.అదేవిధంగా, 5వ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి (గుర్తు: గౌను), 6వ వార్డు అభ్యర్థి అబ్బినేని వినీల రాణి (గుర్తు: గౌను) తమ వార్డుల్లో శక్తివంతమైన డోర్–టు–డోర్ ప్రచారంతో ప్రజాభిమానాన్ని సొంతం చేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అలాగే కూటమి నేతలు కొడాలి శ్రీనివాస్, చిట్టిబాబు,రాజారామ్, కుంజా సంతోష్, సతీష్, శ్రీనివాస్, రాంమోహన్ రావు, తదితరులు గెలిపించండి పాల్గొన్నారు.



## వార్డ్ మెంబర్ గా పి వైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నామినేషన్

**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

టేకులపల్లి గ్రామ పంచాయతీ లో 9 వ వార్డు మెంబర్ గాప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ శుక్రవారం నామినేషన్ వేసినట్లు తెలిపారు.





## సిపిఐ అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని లాక్కెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

- ప్రజాస్వామ్యంలో అందరికీ పోటీ చేసే హక్కు ఉంది
- సిపిఐ నేత సారయ్య

**ఇల్లందు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

సిపిఐ బలపరిచిన సుభాష్ నగర్ గ్రామపంచాయతీ అభ్యర్థి పూనెం కోటయ్య నామినేషన్ పత్రాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని లాక్కుపోయినట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సర్పంచ్ ఎన్నికల మూడోదఫా నామినేషన్ లో భాగంగా ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామపంచాయతీ నందు సిపిఐ బలపరిచిన అభ్యర్థిగా పూనెం కోటయ్య నామినేషన్ వేయడానికి వరుసలో నిలబడి ఉండగా కొందరు కాంగ్రెస్ నాయకులు అతని వద్దనున్న నామినేషన్ పత్రాలను తీసుకొని కింద పడవేసి అక్కడి నుండి పరారయ్యారనీ సిపిఐ నాయకులు తెలిపారు. జరిగిన విషయాన్ని రిటర్నింగ్ అధికారికి తెలియపరిచారు. సిపిఐ , కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ జరుగుతుండడంతో పోలీసు వాహనం వచ్చే క్రమంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు పరారైయ్యారని తెలిపారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థి పూనెం కోటయ్య, అతని మద్దతు దారుడు నిమ్మల రాజును పోలీసు వాహనంలో స్టేషన్కు తరలించారు. స్టేషన్ లో తాను సిపిఐ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినని చెప్పడంతో అతను పోలీసులు వెంటనే నామినేషన్ దగ్గరికి వెళ్ళమని సూచించారు. కానీ అతనిది వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడం, సమయం లేకపోవడంతో నామినేషన్ వేయలేకపోయాడు. అక్కడికి చేరుకున్న సిపిఐ శ్రేణులు, ఈ విషయాన్ని రిటర్నింగ్ అధికారికి, పోలీస్ స్టేషన్ లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం చేసారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క వ్యక్తి పోటీ చేయకడానికి అవకాశం ఉంటుందని కానీ కొంతమంది కాంగ్రెస్ గుండాలు పోటీ చేసే అభ్యర్థి కాగితాలను అభ్యర్థిని కొట్టడం సరైన పద్ధతి కాదని, కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి ఎవరిని కూడా నామినేషన్ వేయకుండా ఉదయం నుండి ఈ ప్రక్రియ కొనసాగిస్తుందన్నారు. వెంటనే ఎలక్షన్ కమిషన్ దీనిపై చర్య తీసుకుని నామినేషన్ మళ్ళీ అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్, రిటర్నింగ్ అధికారి, పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు






## సూరారం సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన చింత జగన్నాథం

**-మద్దతు దారులతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని సూరారం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా జగన్నాథం శుక్రవారం నామినేషన్ ను దాఖలు చేసారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థిగా జగన్నాధం సూరారం గ్రామం నుంచి తన మద్దతుదారులతో వివిధ వాహనాలతొ భారీ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట రెడ్డి ని కలసి మాట్లాడారు. ఆయన మద్దతుతొ గ్రామపంచాయతిలోని వార్డులకు దరఖాస్తులు సమర్పించే అభ్యర్థులతో నామినేషన్ సమర్పించే కేంద్రానికి వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్ఐ బానోత్ హత్తిరాం, మాలోత్ రాములు, కొర్రా నర్సింగ్, ధరవత్ భీముడు, ఇస్లావత్ జాను, బొర్రా రామారావు, బోడా నరసింహ, పదిమల కాటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుమ్మడి నరసయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం

**- ఎన్.సురేష్ రెడ్డి**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోగల "హెచ్–కనెన్షన్ హాల్ లోగుమ్మడి నరమ్య సినిమా షూటింగ్ పారంబోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఎన్.సురేష్ రెడ్డి (ఎన్.ఎస్.ఆర్) తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సినిమాలో గుమ్మడి నర్సయ్య పాత్ర పోషిస్తున్న ప్రముఖ సినీ హీరో కన్నడ సూపర్ స్టార్ శివరాజకుమార్, సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. "గుమ్మడి నరయ్య" మచ్చలెన రాజకీయ




జీవితం ఇప్పుడున్న జనాలకు చూపించాలని, గుమ్మడి నరసయ్య లాంటి ప్రజలకి సేవ చేయాలనే మనసున్న నాయకులు రావాలనే ఉద్దేశంతో ఈ సినిమాకి నిర్మాతగా చేస్తున్నానని ఆయన తెలిపారు. ఇల్లందు ఏరియాకి చెందిన గుమ్మడి నరసయ్య గొప్పతనం గురించి పాల్వంచలోనే ఈ సినిమా ప్రారంభోత్సవం చేయదలిచామన్నారు. దీంతో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో షూట్ ఉంటుందని సురేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు యుగేందర్ రెడ్డి, రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, విఆర్.కె రెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైద్యసేవలకు గుర్తింపు

**-హీలర్ సుగుణారావు కి ఘన సన్మానం**

**-ఘనంగా అంతర్జాతీయ వాలంటీర్స్ డే వేడుకలు**

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**

అంతర్జాతీయ వాలంటీర్స్ డేని పురస్కరించుకుని, కొత్తగూడెంలోని స్థానిక ఎ.వి.ఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన వేడుకల్లో ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ జి. సుగుణారావుని ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఏటి. ఇ.సి,ఎ.ఎ. ఎ.ఒ,ఐక్య తల్లిదండ్రుల సంఘం ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా , ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సుగుణారావు చేస్తున్న వైద్య సేవలను నిర్వాహకులు కొనియాడారు.సన్మానించిన వారిలో సంస్థల నిర్వాహకులు మారుతి రత్నాకర్, లోగాని శ్రీనివాస్, మేకల జ్యోతిరాని, వెంకటేశ్వర్లు, భిక్షపతి, బాలు, కమలారాణి తదితరులు ఉన్నారు.





## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలి

- మణుగూరు సి ఐ నాగబాబు

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎటువంటి సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని మణుగూరు సీఐ పాటి నాగబాబు కోరారు.మండలంలోని సాంబాయిగూడెం,దమ్మక్కపేట గ్రామాల్లో డీఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై నగేష్ తో కలిసి ప్రజలకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలు, దాడులు, అల్లర్లు జరగకుండా ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును భయభ్రాంతులకు లోను కాకుండా నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీల కోసం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

- 4 సెల్ ఫోన్లు, 2670 నగదు స్వాధీనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని ధన్వాద్ ఏరియాలో టూ టౌన్ ఎస్ఐ బి కిషోర్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక భాగాన చెట్ల పొదలలో ఆరుగురు వ్యక్తులు చట్ట వ్యతిరేకంగా 52 పేక ముక్కలతో బహిరంగ ప్రదేశంలో డబ్బులు పణంగా పెట్టి అందర్ బాహర్ పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోగా ఇరువురు వ్యక్తులు పారిపోయినారని నలుగురిని పట్టుకున్నారని, పట్టుకున్న వారిలో బెల్లిపల్లి నవీన్, బట్టు గోపి, చెరుపల్లి ప్రణయ్, అబ్దుల్ మతీన్ ఎండి, ఉన్నారని, నలుగురు వ్యక్తులు వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు 2670 రూపాయలు నగదు ,పేక ముక్కలు పంచుల సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీన పరుచుకుని పిఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినారు పారిపోయిన మాయా బజార్ కి చెందిన ధనసరి కృష్ణ పెనగడపకు చెందిన రాంబాబు పరార్ లో ఉన్నారని వారిపై నిఘా పెట్టారు.

## గుమ్మడి నరసయ్య సినిమా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి : పి.సతీష్

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**



ప్రజా ఉద్యమ నాయకుడు గుమ్మడి నరసయ్య సినిమా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ నాయకులు పెద్ద బోయిన సతీష్ ఒక ఒక ప్రకటన లో కోరారు.శనివారం పాల్వంచ లోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషన్ సొసైటీ అది నేత, ప్రవళిక ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నల్ల సురేష్ రెడ్డి సారథ్యంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రజా నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్ సినిమాను, ప్రముఖ కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ హీరోగా, యువ దర్శకుడు పరమేశ్వర్ హివ్ హివ్రాలే దర్శకత్వం వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుమ్మడి నర్సయ్య, హీరో శివరాజ్ కుమార్ హాజరవుతారు అని తెలిపారు. ఈ దేశ భవిష్యత్తు నిర్ణయించే శక్తి యువతపైనే ఉందని గుమ్మడి నర్సయ్య లాంటి ఆదర్శాలను ఆశయాలను ఆదర్శంగా నేటి యువత తీసుకోని ముందుకు సాగాలన్నారు.

## పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించుకుందాం

- కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణం లో జరగడానికి పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు.రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో మండలంలోని రుద్రంపూర్ గ్రామ పంచాయతీ సంత మైదానంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల నియమావళి, శాంతిభద్రతల ఏర్పాట్లు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు వంటి ముఖ్య అంశాలపై ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి. ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, కార్యకర్తలు చట్టాలను పూర్తిగా పాటించాలని, ప్రజలను ప్రలోభపెట్టే చర్యలు, హింసాత్మక ఘటనలు ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ఇన్స్పెక్టర్ డి. ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రచార ర్యాలీలు, మోటార్ సైకిల్ ర్యాలీలు, ధ్వనివాహనాల వినియోగం వంటి వాటికి సంబంధించి ఎన్నికల సంఘం నిర్ణయించిన మార్గదర్శకాలు అందరూ పాటించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల కోసం అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ మనీషా, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంకటి కృష్ణ, తోట రాజు, సలిగంటి శ్రీనివాస్, అబ్దుల్ ఉమర్, మురాద్, బానోత్ కేస్లీ, కురుస పద్మ, గూడెల్లి యాకయ్య, ఎన్. డి రవితేజ, నిమ్మల సాగర్, గాదం రమేష్, నాంపల్లి రాజేష్ ,సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ మెంబర్ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





## కోయగూడెం బీఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిపై దాడి

**-నామినేషన్ కేంద్రంలోనే కొట్టారని ఆరోపణ**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

టేకులపల్లి మండలం సుకాల్ బోడు నామినేషన్ల కేంద్రం వద్ద కోయగూడెం పంచాయతీ బీఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి పూనెం కరుణాకర్ పై కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఆయన భార్య ఉమ శుక్రవారం దాడి చేసి కొట్టారని కరుణాకర్ విలేఖరులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. నామినేషన్లకు చివరి రోజు కావడంతో రెండో నామినేషన్ వేసేందుకు కరుణాకర్ కేంద్రం వద్దకు వచ్చి వరుసలో నిలబడ్డాడు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే సోదరుడు, కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఆయన భార్య ఉమ వచ్చి నామినేషన్ ఎందుకు వేస్తున్నావంటూ ఘర్షణకు దిగి అయ్యప్ప మాల వేసి ఉన్న కరుణాకర్ పై చేయి చేసుకున్నారన్నారు. ఎలా పోటీ చేస్తావు, బయటకు రా నీ అంతు చూస్తా చంపేస్తామంటూ బెదిరించారని తెలిపారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన వార్డు సభ్యులను కూడా బెదిరించి పంపించారని ఆరోపించారు. వెంటనే 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సురేందర్ తో ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

**ఇది ప్రజా స్వామ్యమా.. లేక ఏంటి : మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

నామినేషన్ వేసేందుకు వచ్చిన తమ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూనెం కరుణాకర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య సోదరుడు కోరం సురేందర్, మాజీ సర్పంచ్ పూనెం ఉమలు దాడి చేసి కొట్టారని విలేకరులతో తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక ఎక్కడ ఉన్నామని ప్రశ్నించారు. తాము పోటీలో నిలబెట్టిన అభ్యర్థి ఓడి పోతున్నదని బయపడి దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారికి, పోలీసులకు, జిల్లా కలెక్టర్ కు, ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామంగా కోయగూడెం పంచాయతీ ఉండగా నామినేషన్ల కేంద్రంలో కనీసం సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల నామినేషన్ల కేంద్రంలో దాడులు చేస్తే రక్షణ ఎక్కడ ఉందన్నారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో నామినేషన్ తీసుకునే ఎన్నికల అధికారికి, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు బానోత్ హరిసింగ్, వరప్రసాద్, బానోత్ రామా, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియ

**చివరి రోజు అభ్యర్థుల నుంచి భారీగా దాఖలైన నామినేషన్లు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా జూలూరుపాడు మండలం మూడవ విడత లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ శుక్రవారం తో ముగిసింది.నామినేషన్లు సమర్పించేందుకు చివరి రోజు కావడంతో మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల కు చెందిన సర్పంచ్ వార్డు సభ్యుల ఆశావాహులు భారీ సంఖ్యలో నామినేషన్ కేంద్రాల వద్దకు వచ్చారు. కడపటి సమాచారం అందే సమయానికి అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 5,(వార్డు లకు 17),గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 5,(వార్డులకు 11),గుండెపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 4,(వార్డులకు 29),నల్ల బండబోడు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 5,(వార్డులకు 10),చింతల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 4,(వార్డులకు 5),కరివారిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 3,(వార్డులకు 18),కొమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 8,(వార్డులకు 25),మాచిన పేట తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి 8,(వార్డులకు 24),గురువాగుతండా గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 4,(వార్డులకు 12),కాకర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 7,(వార్డులకు 28),మాచిన పేట గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 7,(వార్డులకు 16),శంభుని గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి 1 (వార్డులకు 6) నామినేషన్ దరఖాస్తులను ఆశావాహులు సమర్పించారు. జూలూరు పాడు, పాపకొల్లు,పడమటి నరసాపురం నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయని,నామినేషన్ కేంద్రాలకు అభ్యర్థులు ఆఖరి సమయంలో రావడంతో తుది నివేదికలు రావడానికి ఆలస్యమవుతుందని మండల ఎన్నికల అధికారులు వెల్లడించారు.



## సర్పంచ్ స్థానాలకు 59 నామినేషన్లు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**

గుండాల మండలంలో మూడవ రోజు శుక్రవారం సర్పంచ్ స్థానాలకు 59 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అదేవిధంగా వార్డు స్థానాలకు 235 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బుధవారం సర్పంచ్ స్థానాలకు మూడు నామినేషన్లు దాఖలు కాగా గురువారం 20, శుక్రవారం 59 నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 82 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బుధవారం వార్డు స్థానాలకు మూడు దాఖలు కాగా గురువారం 95, శుక్రవారం 235 స్థానాలకు నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 333 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## గుమ్మడి నరసయ్య సినిమా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి : పి సతీష్

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**



ప్రజా ఉద్యమ నాయకుడు గుమ్మడి నరసయ్య సినిమా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ నాయకులు పెద్ద బోయిన సతీష్ ఒక ఒక ప్రకటన లో కోరారు.శనివారం పాల్వంచ లోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషన్ సొసైటీ అది నేత, ప్రవళిక ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నల్ల సురేష్ రెడ్డి సారధ్యంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రజా నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్ సినిమాను, ప్రముఖ కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ హీరోగా, యువ దర్శకుడు పరమేశ్వర్ హివ్ హివ్రాలే దర్శకత్వం వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుమ్మ నర్సయ్య, హీరో శివరాజ్ కుమార్ హాజరవుతారు అని తెలిపారు. ఈ దేశ భవిష్యత్తు నిర్ణయించే శక్తి యువతపైనే ఉందని గుమ్మడి నర్సయ్య లాంటి ఆదర్శాలను ఆశయాలను ఆదర్శంగా నేటి యువత తీసుకోని ముందుకు సాగాలన్నారు.

# నేడు హోంగార్డుల 63వ ఆవిర్భావ దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**

మండలాపరిధిలోని హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్ లో తెలంగాణ డిజిపి ఉత్తర్వుల మేరకు శనివారం హోంగార్డుల 63వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా హోంగార్డులకు ఆటల పోటీలు, పెరేడు, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత, వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 62 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హోంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. హోంగార్డ్స్ ఆవి ర్భావ దినోత్సవ సందర్భంగా వారు కొన్ని న్యాయమైన కోరికలను ప్రభుత్వానికి విన్న వించారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, వారికి హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ అయిన వారికి ప్రభుత్వం నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం, అలాగే కారుణ్య నియామకాలు, బస్సు పాసులు అలాగే కానిస్టేబుల్ రిక్రూట్మెంట్లో ఎక్స్ సర్వీస్మెన్ వారికి ఇస్తున్న కోటాను తమకు కూడా వర్తింపజేయాలని కోరారు



వి. సత్యనారాయణ
హోం గార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



జి.వీరయ్య
సెక్రటరీ హోంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సయ్యద్ ఇర్ఫాన్ అహ్మద్
హోంగార్డ్ కొత్తగూడెం యూనిట్





# ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా ఆపరేటర్లకు అద్భుత అవకాశం

**- ఈపీ ఆపరేటర్లుగా ఎంపికకు సర్టిఫికెట్ల ధృవీకరణ, ఇంటర్వ్యూల నిర్వహణ**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)**

సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా మహిళా కార్మికులకు అవకాశం కల్పించాలన్న సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచన మేరకు సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం తొలిసారిగా ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఇటీవలనే దరఖాస్తులకు ప్రకటన చేయగా మొత్తం 43 మంది మహిళా కార్మికులు దరఖాస్తు చేశారు. వీరిలో ఇంటర్వ్యూలకు 35 మంది హాజరయ్యారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎంపిక కమిటీ సభ్యులు జీఎం (సీపీపీ) ఏ.మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం కవితా నాయుడు, జీఎం (ఓసీపీ) పి.ఎలిషా, సీఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్, జీఎం (హెచ్ఆర్డి) ఆర్. విజయ ప్రసాద్, జీఎం (ఎంఎస్) బొజ్జా రవి మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఆదేశాల మేరకు మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా పనిచేయగలరు అనే ఉద్దేశం తో ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించటం జరిగిందని ఇది ఒక గొప్ప అవకాశం కనుక ఎంపికైన అభ్యర్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన మహిళా అభ్యర్థులకు మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్/ హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో పోస్టింగ్ ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం సంస్థ ఛైర్మన్ చొరవతో సింగరేణి చరిత్రలో తొలిసారి కల్పించబడిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధి కి కూడా పాటుపడాలని కోరారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

మండల పరిధిలోగల కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి గారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమములలో పాలకమండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వర రావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**- దేవాలయంలోని ఖాళాగా ఉన్న పోస్టుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం : దేవస్థాన కార్యనిర్వాహణాధికారి**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో "ఖాళీగా ఉన్న పాచక-1, అసిస్టెంట్ కుక్-1, డోలు-1, సన్నాయి-1, శృతి-1" పోస్టులకు స్మార్థ ఆగమం ప్రకారం ప్రసాదములు, వంటలు తయారు చేయుట, వాయిద్యచేయుటకు అర్హత కలిగిన బ్రాహ్మణ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. పూర్తి వివరములకు దేవస్థాన కార్యాలయంలో



సంప్రదించాలని ఆలయ సిబ్బంది తెలియజేసారు.



# ముత్తారం 5వ వార్డు అభివృద్ధే లక్ష్యం

## -సైదులు వాగ్దానాల పర్వం



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :- ముత్తారం పంచాయతీ 5వ వార్డు నుంచి సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారాపొంగు సైదులు, వార్డు అభివృద్ధి కోసం చేపట్టనున్న కార్యక్రమాలను అధికారికంగా ప్రకటించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి తక్షణ పరిష్కారం అందించేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదలకే మొదటి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.ప్రధానవాగ్దానాలు: వార్డులో త్రాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించి, పైపులైన్ మరమ్మతులు, పగుళ్లు తక్షణమే సవరించడం. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిగా చేరేలా కఠిన పర్యవేక్షణ. వికలాంగులు, వృద్ధులకు పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలుబీ కొత్త పెన్షన్ల మంజూరుకు నిరంతర ప్రయత్నం. అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ. వార్డులో ఉన్న %ాజ% కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధికి ప్రాధాన్యత. కొత్త సీసీ రోడ్ల నిర్మాణం, పొడవునా రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు. కొత్త విద్యుత్ దీపాల ఏర్పాటు, పాతవి మరమ్మతులు. ప్రజల సమస్యలపై 24 గంటలూ అందుబాటులో ఉండడం. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని, తమకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా కృషి చేస్తానని సైదులు తెలిపారు. వార్డు అభివృద్ధికి తనను ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

## -మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం
## -ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్







కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... బాల్యవివాహ రైతంగా మార్చుదానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని నిన్న కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు.బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు.బాల్ వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు.వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారులు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని పాలివ్వాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ టీమ్ మెంబర్ భాస్కర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని అజిత , మరియు ఉపాధ్యాయులుప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సోమలింగం యాదవ్, రమ్య, నరసింహారావు, కళ్యాణి, శ్యామ్ ,స్నేహలత ,విజయ్, పశుపతి ,పృధ్వి, సతీష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... రోడ్డు దాటుతున్న పాదచారులపై కారు దూసుకెళ్లడంతో అయ్యప్ప మాల స్వామికి, ఒక యువతికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని లంక సాగర్ క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం గుర్తు తెలియని కారు ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరావును ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అల్లర్ల సృష్టిస్తే చట్టపరమైన చర్యలు...

## – ఎవరు ప్రచారం వాళ్లు నిర్వహించుకోవాలి– సీఐ మధు.



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం లో వెనకాడే.. ప్రసక్తి లేదని, మధిర సీఐ మధు ఎర్రుపాలెం ఎస్సై.రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ లో సర్పంచ్ పోటీ అభ్యర్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అభ్యర్థులు ప్రచారం చేసేటప్పుడు గొడవలు జరగకుండా చూసుకోవాలని ఎవరు ప్రచారం వారు.. నిర్వహించుకోవాలని అన్నారు. అనవసరంగా ఘర్షణలకు తావియొద్దని అన్నారు. ఎన్నికల ప్రచారం సాయంత్రం త్వరగా ముగించుకోవాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి ఆశలు కల్పించొద్దని. మందు, డబ్బు ఎర చూపించవద్దని అన్నారు. గ్రామంలో మంచి నాయకుడిని ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సోషల్ మీడియాలో ప్రత్యర్థులను రెచ్చగొట్టే పోస్టింగులు పెట్టవద్దని అన్నారు. సమస్యాత్మకమైన గ్రామపంచాయతీలకు పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు.మద్యం సేవించి ప్రచారంలో పాల్గొనదని, పోలింగ్ రోజు 100 మీటర్ల లోపు అభ్యర్థులు ప్రచారం నిర్వహించొద్దని అన్నారు. ఎవ్వరైనా కావాలని గొడవలు సృష్టిస్తే పోలీసు వారిని సంప్రదించాలని సిఐ మధు సర్పంచ్ అభ్యర్థులకు తెలిపారు.

# సర్పంచ్ బరిలో అన్నదమ్ములు





వేంసూరు సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలో బీరాపల్లి ఎస్సీ జనరల్ స్థానం కేటాయించగా సర్పంచ్ పదవి కోసం అన్నదమ్ములు బరిలో నిలిచారు అన్న రావూరి చిన్న వెంకటేశ్వరరావు ను టీఆర్ఎస్ మద్దతుతో పోటీలో నిలవగా తమ్ముడు రావూరి జయరాజు కాంగ్రెస్ మద్దతుతో పోటీలో నిలిచి నామినేషన్ దాఖలు చేశారు

# మీనాక్షి నటరాజన్ కలిసిన హఫీజుద్దీన్...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న నాయకులకు సమున్నతమైన స్థానం కల్పిస్తామని తెలంగాణలో పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షినటరాజన్ తెలిపారని కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు మహ్మద్ హఫీజుద్దీన్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యేల ఓల్డ్ క్వార్టర్స్ నందు కాంగ్రెస్ నాయకులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ ఆహ్వానం మేరకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లానాయకులు మహ్మద్ హఫీజుద్దీన్ తోపాటు యువజన నాయకుడు బెల్లంకొండ శరత్ పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి అశ్విని ఇంటింటి ప్రచారం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల కేంద్రం ఎర్రుపాలెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేయుచున్న నంద్రు అశ్వని ని గెలిపించాలని శుక్రవారం మండల కేంద్రం ఎర్రుపాలెంలో ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ నాయకుల నిర్వహించారు.టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల వెంకట నరసయ్య,షేక్ బాజీ,చిప్పా మధు,డాక్టర్ నర్సి రెడ్డి,దేశబోగు రోశయ్య, దేవరకొండ ఏడుకొండలు, షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో పాత ప్రజ్ఞ స్కూలు వీధి నందు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి అశ్విని ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుకు ఓటు వేయాల్సిందిగా కోరుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నంద్రు అశ్విని గెలిపిస్తే గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అశ్వినీకి తమ ఓటు ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని నాయకులు కోరారు.

# యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ రేసులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోట్రు అర్జునరావు

**–శుక్రవారం అభిమానులు నడుమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పోట్రు**

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 5 :**

సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు ప్రధాన అనుచరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్రు అర్జునరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ భారీ ర్యాలీగా లింగాల గ్రామానికి చేరుకొని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం యర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ టి టి డీ పి పార్టీ బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు ఈరోజు అందజేశారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తప్పకుండా యర్రబోయినపల్లి గ్రామంలో తప్పకుండా ఈ గ్రామపంచాయతీ ఎన్నికలలో మూడు రంగుల జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన అన్నారు అందులో భాగంగా పోచవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మహిళా సర్పంచ్ అభ్యర్థిగా దేవభక్తిని కృష్ణకుమారి తన అనుచరులతో కలిసి శుక్రవారం పోచవరం ప్రభుత్వ పాఠశాలలో తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు అదేవిధంగా పెద్దకోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిగా తన ఇంటి వద్ద నుండి బ్యాండు మేళాలతో భారీ ర్యాలీగా రైతు వేడుకకు చేరుకొని దేవవరపు నాగమణి



తన నామినేషన్ పత్రాలను శుక్రవారం పెద్ద కోరుకొండి రైతు వేదికలో ఎన్నికల అధికారులకు మధ్యాహ్నం రెండు మూడు గంటలకు సమర్పించారు ఈ కార్యక్రమంలో టి టి డి పి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పోట్రు శ్రీనివాసరావు

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 5 :**



మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు శ్రీనివాసరావు సి పి యం పార్టీ బలపరచిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడవ తారీకు నామినేషన్ ఎన్నికల అధికారులకు అందజేసిన విషయం అందరికీ తెలిసిందే అందులో భాగంగా శుక్రవారం తన నామినేషన్ పత్రాలను మరల ఎన్నికల అధికారులకు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అందజేశారు. అనంతరం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ సిపిఎం పార్టీ బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా గ్రామ ప్రజలు తప్పకుండా నన్ను ఆశీర్వదిస్తారని అయన అన్నారు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో ఈ గ్రామానికి సేవ చేయాలనేదే లక్ష్యంగా భావించి ఇటువంటి పార్టీ కోసం కట్టుబడి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఆయన తన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు అనంతరం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సంండ్ర వెంకట వీరయ్య కు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ కు యర్రబోయినపల్లి గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ వేయుటకు ర్యాలీగా బయలు దేరిన సీ పి యం పార్టీ బలపరచిన పాలెపు అనుచరులు

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 5 :**



మండల పరిధి చెన్నూరు రావికంపాడు గ్రామపంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు తన నివాస గృహము నుండి సిపిఎం పార్టీ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాలెపు అనుచరులు భారీ ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఐదుగురితో కలిపి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు ఉదయం 11 గంటలకు అందజేశారు అనంతరం పాలెపు రామారావు మాట్లాడుతూ చెన్నూరు రావికంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం పై మరల బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని ఎవరు ఎన్ని విషపూరితమైనటువంటి ప్రయత్నాలు చేసినా కూడా గ్రామ ప్రజలు తప్పకుండా సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినే గెలిపిస్తారని ఆయన జోష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో పాలెపు అనుచరులు సిపిఎం పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న ఆలోచన పెద్ద పరిష్కారం

**– సిపిఐ నేతల చొరవతో మిషన్ భగీరథ నీటి సమస్య తాత్కాలిక పరిష్కారం**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



చిన్న ఆలోచనతో పెద్ద సమస్య పరిష్కారం అనే పదానికి ఈ ఘటన ఉదాహరణగా నిలు స్తుంది. ఎందుకంటే మిషన్ భగీరథ పైప్లైన్ లీకై ప్రధాన రహదారి పై నీరు పోతుం డడంతో అక్కడి సిపిఐ పార్టీ నేతలు తక్షణమే స్పందించారు. స్వయంగా అక్కడికి వెళ్లి చూపించిన ఓ చిన్న పరిష్కారం నీటి ప్రవాహాన్ని నిలుపుదల చేసింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లోనీ ఖమ్మం–సూర్యాపేట రహదారిపై నీరు ప్రవహిస్తుంది. దీంతో ఆ పరిధిలోని షాపుల్లో నుంచి అటు...ఇటు నడిచే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెంపటి రాము, రెబ్బగొండ్ల గోపి నీరు ప్రవాహం ఎక్కడి నుంచి వస్తుందని వెళ్లి పరిశీలించారు. అక్కడ ఓ మిషిన్ భగీరథ పై పగిలి నీరు ఉబికివస్తుండడం గమనించారు . ఈ క్రమంలో ఉపాయం ఆలోచించి గడ్డపార ద్వారా కర్ర సహాయంతో కాలువలోకి వరద నీటిని మళ్లించారు. దీంతో నీటి పైకి వచ్చే ప్రవాహం ఆగిపోయింది. సిపిఐ నేతలు చూపిన చొరపై షాపు యజమానులతో పాటు వాహనదారులు ప్రజలు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి చేస్తా... ఆదరించండి

**– సర్పంచ్ అభ్యర్థిగా కుక్కా సుధారాణి నామినేషన్**



**కల్లూరు డిసెంబర్ 5( సూర్య న్యూస్)**

మండల పరిధి రఘునాథ గూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కా రాణా సతీమణి కుక్కా సుధారాణి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు తో ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని ప్రజలు ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తాం...

**– చిన్న కోరుకొండి సర్పంచ్ అభ్యర్థిగా బూదాటి గీత**



**కల్లూరు డిసెంబర్ 5( సూర్య న్యూస్)**

అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత గా అభివృద్ధి చేస్తామని, గ్రామ అభివృద్ధి కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూదాటి నారపరెడ్డి సతీమణి భూదాటి గీత స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని బూదాటి గీతను గెలిపించి,గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి బూదాటి నారపరెడ్డి గీత మాట్లాడుతూ తరతరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్నామని, నమ్ముకున్న వారి కోసమే పని చేశామని 50 ఏళ్లుగా గ్రామ ప్రజల అండదండతో రాజకీయాల్లో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడ్డామని,పంచాయతీ ఎన్నికల్లో గెలిపిస్తే రానున్న కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 12 హామీలతో హాట్ టాపిక్

## -సర్పంచ్ అభ్యర్థిగా కొండపల్లి నామినేషన్
## -వినూత్న ప్రచారం ప్రజల్లో ఆశలు
## -పారదర్శకత భరోసాకు నిదర్శనం



**కల్లూరు, డిసెంబర్ 5 (సూర్య న్యూస్) :**
స్థానిక ఎన్నికల సందడి జోరుగా కొనసాగుతుంది. గ్రామ సర్పంచ్ అయ్యేందుకు రాజకీయ నేతలు పడుతున్న కష్టాలు అంత ఇంత కాదు. ఖమ్మం జిల్లాలో ఓ అభ్యర్థి అయితే వినూత్నంగా ఏకంగా 100 రూపాయల బాండ్ పేపర్ పై 12 హామీలతో సంతకం చేసి గ్రామస్తుల ముందుకు రావాటానికి సిద్ధం అయ్యాడు. ఆ 100 రూపాయాల బాండ్ పేపర్ లో 12 హామీలు ఇప్పుడు ఆ గ్రామంలో ఎక్కడ ఇద్దరు కుర్చున్న ఆ బాండ్ పేపర్లో హామీల గురించే ప్రస్థావన వస్తుంది. దీంతో ఆ గ్రామంలో బాండ్ పేపర్ హామీలతో బంపర్ ఆఫర్ గా హాట్ టాఫిక్ గా మారింది.ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు కొత్త పుంతలు తొక్కుతుంది. గ్రామ సర్పంచ్ అయ్యేందుకు రాజకీయ నేతలు పడుతున్న కష్టాలు అంత, ఇంత కాదు. ఏకగ్రీవం కోసమైతే ఏకంగా విలువైన భూములు, భారీగా డబ్బులు సమర్పించుకుంటున్నారు. కానీ ఓ అభ్యర్థి మాత్రం ఇందుకు బిన్నంగా హామీల పేరుతో ఏకంగా 100 రూపాయాల బాండ్ పేపర్ పై 12 హామీలతో సంతకం చేసి ప్రజల ముందుకు వెళ్తున్నాడు. తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామానికి ఏం ఏం చేయగలనో ఓ మేనిఫెస్టో సిద్ధం చేసుకున్నాడు సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు ఏకంగా గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం 100 రూపాయాల బాండ్ పై సంతకం చేసి 12 హామీలతో సర్పంచ్ పదవీ కోసం గ్రామస్తుల ముందుకు వెళ్ళనున్నాడు. 12 హామీలతో కూడిన బాండ్ పేపర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవ్వటంతో పేరువంచ గ్రామంలో ప్రతి ఇంటికి చెరుకోవటంతో సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ కు ప్రజల నుంచి మద్దతు బాగానే వస్తుంది.ఆ గ్రామంలో ప్రజల సమస్యలను స్వంతముగా భావించి వాటి పరిష్కారం కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఆయన, తన వినూత్న ప్రచారంతో ప్రజల్లో నూతన ఆశలు రేకెత్తిస్తున్నారు.ఇప్పటికే గ్రామ సమస్యలపై లోతైన అధ్యయనం చేసిన సర్పంచ్ అభర్థి కొండపల్లి శ్రీనివాసరావు, వాటి పరిష్కారానికి సంబంధించిన హామీలను రూ.100 బాండ్ పేపర్పై ముద్రించి ప్రజల చేతుల్లో అందించడం ద్వారా గ్రామంలో పారదర్శకతకు, భరోసాకు నిదర్శనంగా నిలిచారు. ప్రజల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేసే నాయకుడిగా గ్రామంలో గుర్తింపు పొందుతున్నారు.ప్రధానాంగా కోట్ల విలువైన పంటలను నాశనం చేస్తూ సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను ఏంత ఖర్చైనా పెట్టి శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన 100 రూపాయల బాండ్ పేపర్ పై మొదటి హామీతోనే రైతుల్లో విశేష స్పందన వస్తుంది. అలానే పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి రూ. 25,116 సహాయం, గృహ ప్రవేశాలకు రూ. 10,116, ప్రసవాలకు ఆర్థిక అండ వంటి హామీలతో మహిళ ఓటర్ల విశేషంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తుంది. అలానే గ్రామంలోని వ్యవసాయ కూలీలకు, ముఠాలకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు స్వంత నిధులతో అందిస్తానని,అదే విధంగా అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమైన వారికి ఆర్థిక సాయం, గ్రామ చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తులు, సాగునీటి అందుబాటును పెంచేందుకు నాగార్జునసాగర్ నీటిని గ్రామ చెరువులకు మళ్లించే లక్ష్యసాధన వినాయక చవితి, దసరా వేడుకలకు ఉచిత విగ్రహాలు, క్రైస్తవ చర్చీలకు క్రిస్మస్ సహాయం, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా వంటి మెనిఫెస్టో తో ఉన్న 100 రూపాయాల బాండ్ పేపర్ ఇప్పుడు ఆ గ్రామంలో హాట్ టాపిక్ గా మారింది. బాండ్ పేపర్ లో ఇచ్చిన 12 హామీలే కాకుండా విపత్తులు వచ్చినప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటాను అని వారి వారి అవసరాల బట్టి అదుకుంటా అని హామీ ఇస్తున్నారు. అంతేకాక ప్రతి నెలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తానని ఆ గ్రామానికి వరాల జల్లు కురిపియటంతో ఈ రోజు నామినేషన్ వేస్తున్న ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన మాతృమూర్తి కొండపల్లి ఇందిర కాళ్లకు నమస్కారం చేసి ఆశీస్సులు అందుకున్నారు. తన అన్న కొండపల్లి రాధాకృష్ణ వదిన సాహాయ సహకారాలతో మద్దతుగా ప్రజలు భారీగా తరలివచ్చారు. నామినేషన్ కు ముందుగా భారీగా తరలి వచ్చిన ప్రజలతో కలిసి పేరువంచ గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలోకి వెళ్లి ఆయన ఆశీస్సులు, ముగ్గు వెంకటాపురం గ్రామాములో ఉన్న రామాలయంలోకి వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. అయితే ప్రజలు కూడా ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావుకే మద్దతుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇలాంటి హామీలతో ఎవ్వరూ ఇప్పటి వరకు రాలేదని ఇప్పుడే కొత్తగా మా గ్రామంలో వినూత్నంగా బాండ్ పేపర్ పై సంతకం చేసి మా ముందుకు రావటం ఆనందంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు.

# రెబల్స్ మచ్చికకు యత్నాలు

## -మోటాపురంలో కూటమి నాయకుల చర్చలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పంచాయతీ ఎన్నికలలో రెబల్స్ అభ్యర్థులకు బుజ్జగిం పులు ప్రారంభమయ్యాయి. ఇదే అదునుగా భావించి కూటమి నాయకులు అధికార పార్టీ నాయకుల అభ్యర్థులతో చర్యలు ప్రారంభించారు .నేలకొండపల్లి మండలం లోని మోటాపురంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి రావెళ్ల కృష్ణారావు ను శుక్రవారం సీపీఎం,సీపీఐ,బీజేపీ, టీడీపీబీఆర్ఎస్ కూటమి నాయకులు కలిశారు.తన నామినేషన్ ను ఉపసంహరించుకుని కూటమి కి మద్దతు ఇవ్వాలని కూటమి నాయకులు చర్చలు నిర్వహించారు.రెబల్ అభ్యర్థి తో పాటు తన అనుచరులతో కలిసి చర్చలో పాల్గొన్నారు. చర్చలో రావెళ్ల కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ నాయకులు బెల్లం వాసు,కూటమి నాయకులు ఇంటూరి ఆశోక్,గుగులోత్ వీరు.నున్నా రవికుమార్,చావా కిరణ్, బెల్లం పుల్లయ్య,ఏలూరి శ్రీనివా సరావు,సేవా కోటేశ్వరరావు,ప్రవీణ్,భాగం మురళి,శ్రీరాములు, షామిలేటి బాబు,దూదిపాల బాబు,నవీన్,హరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పని తీరు బాగలేదు...

## -జిల్లాలో మరో 13 పాఠశాలలో ఏ.ఐ.కు ప్రతిపాధనలు,-ముజ్జుగూడెం పాఠశాల ఉపాధ్యాయుల పని తీరు పై అసంతృప్తి
## -ఏయంఓ పెసర ప్రభాకర్ రెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలో రెండో విడత లో మరో 13 పాఠశాలలో ఏ.ఐ.విద్య ను ప్రారంభించేందుకు ప్రతిపాధనలు పంపినట్లు జిల్లా ఏయంఓ పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.మండలం లోని ముజ్జుగూడెం, సింగారెడ్డిపాలెం,నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు.ఏ.ఐ.విద్య పని తీరు ను పరిశీలించారు. ముజ్జుగూడెం పాఠశాల ను సందర్శించిన సమయంలో ఇద్దరు కు గాను.ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారు. ఎలాంటి అనుమతులు, సమాచారం లేకుండా గైర్హజర్ కావటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు.సమయ పాలన పాటించని ఉపాధ్యాయుడు పై అగ్రహాం వ్యక్తం చేశారు.40% పని దినాలు ఉపాధ్యాయుడు సెలవులలో ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు.9 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు ఉన్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు.పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచడంలో విఫలమయ్యారని అన్నారు. ఉపాధ్యాయులు పనితీరు బాగాలేదని అసంతృప్తి వ్యక్తపరిచారు. సదరు ఉపాధ్యాయులపై డీఈఓ కు నివేదికను ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం నేలకొండపల్లిలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఏ.ఐ విద్యలో ఈ సి ఆర్ పాత్ర కీలకమన్నారు.ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ ను భాగస్వామిలు చేయాలని సూచించారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి చలపతిరావు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజులపాటి

## -ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న రాజులపాటి





**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 5 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు ప్రధాన అనుచరులు రాజులపాటి లాలయ్య శుక్రవారం తోటకూర నివాస గృహమైనటువంటి తాళ్లూరు వెంకటాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ర్యాలీతో పోచవరం ప్రభుత్వ పాఠశాలకు బయలు దేరారు వెనువెంటనే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రాజుల పాటి లాలయ్య శుక్రవారం 12 గంటల సమయంలో ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు అనంతరం తోటకూర మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తప్పకుండా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వద్దనుండి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేశారని అటువంటి పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తప్పకుండా గెలిపిస్తాయని తోటకూర తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోటకూర రామకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడు గోపి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాజులపాటి రామకృష్ణ రాజులపాటి లక్ష్మీ రాజులపాటి నాగేశ్వరావు లాలయ్య నాయుడు నారాయణరావు రాజులపాటి బసవయ్య మురళీ నాయుడు మురళీ వడ్డెబోయిన అచ్చుతారావు వంగల ముత్యాలు వంగల వెంకటేశ్వర్లు పామర్తి అయ్యప్ప, మాధవరావు శ్రీను మోదుగు వెంకటేశ్వర్లు అరిగెల రాంబాబు జొన్నలగడ్డ ప్రసాదు రామిశెట్టి నాగేశ్వరరావు బాలరాజు దేవేందర్ పొట్టపింజర పుల్లయ్య రామారావు అరిగెల యోహాను ముని పుల్లారావు మోదుగు మంగయ్య వసంతరావు యం కృష్ణ రాజులపాటి నరేంద్ర పులిచర్ల రమేష్ రేసు కనకారావు మహిళలు పులిచర్ల గౌరమ్మ నాయుడు కృష్ణవేణి నాయుడు మాణిక్యం కాట్ల తిరుపతమ్మ రాజులపాటి పద్మ అనుబోతు లక్ష్మీకాంత వంగల ఆదిలక్ష్మి రాజులపాటి అనసూయ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.